www.vishalabharati.com
epaper:vishalabharati.com

గురువారం, హైదరాబాద్
04.07.2024
సంపుటి:2 సంచిక:261

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక



## కాంగ్రెస్ కండువా కప్పుకున్న కేకే

కాంగ్రెస్ లో చేరికలపర్వం కొనసాగుతోంది. కారు దిగుతున్న పలువురు నేతలు హస్తం గూటికి ఒక్కరొక్కరుగా చేరుతున్నారు. ఈక్రమంలోనే సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు కె.కేశవరావు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. దిల్లీలోని సీఎం రేవంత్ సమక్షంలో కండువా కప్పి ఏఐసీసీ ప్రెసిడెంట్ ఖర్గే పార్టీలోకి కేకేను ఆహ్వానించారు.కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి దీపాదాస్ మున్షీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కేకే కుమార్తె, హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి గతంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన విషయం తెలిసిందే

- విశాలభారతి,స్టేట్ బ్యూరో

### లైట్ తీసుకుంటున్న అధికారులు?

రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి తమ సమస్యలను చెప్పుకుంటారు. ఆసరా పింఛన్లు, రేషన్ కార్డులు, డబుల్ బెడ్‌రూం ఇండ్లు, భూ సమస్యలపై తమ దరఖాస్తులు చేస్తున్నారు. వృద్ధులు, వికలాంగులు, వితంతు మహిళలు, నిరుపేదలు, రైతులు, నిరుద్యోగులు తమ గోడు వెళ్లబోసుకుంటున్నారు. ప్రజల నుంచి వస్తున్న వినతులను సంబంధిత అధికారులు సీరియస్ గా తీసుకుంటున్న దాఖలాలు కనిపించడం లేదు. ఆయా శాఖల మంత్రులు, ఉన్నతాధికారులు ఇతర పనుల్లో బిజీగా మారడం, సీఎం రేవంత్ సైతం రాజకీయలపై ఫోకస్ పెట్టడంతో ప్రజావాణి సమస్యలు ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా మారిపోయింది. దీంతో ప్రజలు ప్రజాభవన్ కు రావడానికే ఆలోచన చేస్తున్నారు. ప్రజా వాణికి వచ్చిన వారి సమస్యను తెలుసుకుని సంబంధిత శాఖలకు సిఫారసు చేయడం వరకే అధికారుల బాధ్యతగా మారింది. గత పదేండ్లుగా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా పని కాని పరిస్థితి ఉండే. ముఖ్యమంత్రి కలవరు... మంత్రులు, ఎమ్మెల్యేలు తమ పరిధిలో లేదని తప్పించుకున్న సందర్భాలు కోకొల్లలు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలతో సత్సంబంధాలు నెరపడంలో విఫలమైందనే విమర్శలను మూటగట్టుకుంది. ఇప్పుడు కాంగ్రెస్ నేతలపై కూడా ప్రజల్లో ఇదే భావన కలిగే ప్రమాదం ఉందని, ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కోవాలని రాజకీయ పండితులు అభిప్రాయపడుతున్నారు.

# ప్రజావాణి అభాసుపాలు

- దరఖాస్తుల పరిష్కారంపై నీలినీడలు
- సీఎం రేవంత్ గైర్హా జరుతో నిర్లక్ష్యం
- రాష్ట్రం నలుమూలల నుంచి అర్జీలు
- నీటిమీద రాతలా సత్వర పరిష్కారం
- అధికారుల తీరుపై ప్రజల్లో అసహనం
- ఫిర్యాదులపై కిందిస్థాయిలో జాప్యం
- గడీల పాలన ముగిసినా మారని అధికారులు



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

గత పది ఏళ్లుగా తమకు ఏదైనా సమస్య వస్తే ముఖ్యమంత్రి దృష్టి వరకు ఎలా తీసుకెళ్లాలో తెలియక ఇబ్బంది పడ్డ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ అధికారంలోకి రాగానే ప్రజావాణి కార్యక్రమంతో సమస్యలను నేరుగా సీఎం రేవంత్ దృష్టికి తీసుకెళ్తున్నారు. ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది. దీంతో రాష్ట్రం నలుమూలల నుంచి వేలల్లో జనాలు తరలి వస్తున్నారు. ఇన్ని రోజులు తమ సమస్యలు ఎవరికి చెప్పుకోవాలా అర్థం కాక ఇబ్బంది పడుతున్న ప్రజలకు ఇప్పుడు మరో సమస్య ఎదురవుతుంది. పరిష్కారం కాని సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే విలైనంత తొందరలో పరిష్కరిస్తానంటూ ప్రజావాణి కార్యక్రమాన్ని చేపట్టగా.. అది ఇప్పుడు అభాసుపాలవుతోంది. గత 10ఏళ్ళు గా చీమకుడా దూరని దుర్భేధ్యమైన సెక్యూరిటీతో ఉన్న సీఎం క్యాంప్ ఆఫీస్ అయిన ప్రగతి భవన్ లోకి సామాన్యులకు ప్రవేశం కల్పించిన వారి సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదన్న విమర్శలు ఉన్నాయి. సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన మరుసటి రోజే ప్రజా భవన్ కి వెళ్లి ప్రజల సమస్యలు దగ్గరుండి వినడంతో రాష్ట్రం నలుమూలల నుంచి సీఎంతో తమ సమస్యలు చెప్పుకునేందుకు వచ్చేవారి తాకిడి పెరిగింది. కానీ అదే స్థాయిలో ప్రజల సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదని బాధితులు ఆవేదన చెందుతున్నారు.

**మెకానిజం ఉన్నా.. నిర్లక్ష్యమే**

ప్రతి మంగళ, శుక్రవారాల్లో తెల్లవారుజాము

..మిగతా 2 లో



## అవినీతిపై రాజీలేని పోరు

- ఆ సంస్థలకు పూర్తి స్వేచ్ఛ
- తమ దృష్టి అభివృద్ధిపైనేకాని ఓటు బ్యాంకు రాజకీయాలపై కాదు
- విపక్షాల అజెండాను ప్రజలు తిరస్కరించారు
- ప్రధాని నరేంద్ర మోడీ
- విపక్షాలు నినాదాలు చేస్తూ సభ నుంచి వాకౌట్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

అవినీతిపై పోరాటం చేసేందుకు ప్రభుత్వ ఏజెన్సీలకు పూర్తిగా స్వేచ్ఛనిచ్చినట్లు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. అవినీతిపై పోరాటమే తమ ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పే తీర్మానంపై రాజ్యసభలో జరిగిన చర్చకు ఇచ్చిన సమాధానంలో ప్రధాని మోదీ పేర్కొన్నారు. గత పదేళ్లలో భారతీయ జనతాపార్టీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వ పనితీరును చూసే ప్రజలు మూడోసారి అధికారం ఇచ్చారని తెలిపారు.అయితే ప్రధాని మాట్లాడుతుండగా విపక్షాలు నినాదాలు చేస్తూ సభ నుంచి వాకౌట్ చేశాయి. దీనిపై రాజ్యసభ ఛైర్మన్

..మిగతా 2 లో

## 15 నెలల్లో బీఆర్ఎస్ ఉంటుందా?

- 15 మంది ఎమ్మెల్యేలు పోకుండా కాపాడుకోండి
- దొండకాయ, బెండకాయలు అమ్ముకో
- కేసీఆర్.. ఇక రాజకీయాల గురించి ఆలోచించకు
- 9 నెలలకు పిల్లలు పుడతారు.. కానీ రుణమాఫీ అవ్వట్లేదు
- ఓల్డ్ సిటీ బిల్లులు వసూలు చేసే దమ్ము లేదా?
- ఢిల్లీలో పీసీసీ కోసం 5 రోజులుంటారా?
- మెదక్ ఎంపీ రఘునందన్ రావు



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇక రాజకీయాల గురించి ఆలోచించకుండా ఫాంహౌజ్ లో బెండకాయలు, దొండ కాయలు అమ్ముకుని బతకాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఎద్దేవాచేశారు. తెలంగాణలో త్వరలోనే అధికారంలోకి వస్తామని ఏకంగా 15 ఏండ్లు ఉంటామని చెబుతున్నారని, కానీ ఆసలు

..మిగతా 2 లో

## సమైక్యవాదులను ఎదుర్కొన్నాం

- చంద్రబాబు నాయుడుని ఢీకొట్టాం
- ఇప్పుడున్న ఈ కాంగ్రెస్ మనకోలెక్కా?
- బీఆర్ఎస్ చరిత్రలో అడుగడుగునా విజయగాథలే
- ఆ పార్టీ అధినేత కేసీఆర్



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

రెండున్నర దశాబ్దాల బీఆర్ఎస్ ప్రస్థానంలో ప్రతి అడుగులో అద్భుతమైన విజయగాథలే తప్ప అపజయగాధలు లేవని.. తెలంగాణ సాధన కోసం బయలుదేరిన నాటి వ్యతిరేక పరిస్థితులనే తట్టుకుని నిలబడ్డ పార్టీకి నేటి పరిస్థితులు ఒక లెక్కే ఆ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్నారు. ఎలాంటి ఆటంకాలనైనా అలవోకగా దాటుకుంటూ ప్రజాదరణను మరింతగా పొందుకుంటూ ముందడుగు వేస్తుందని స్పష్టం చేశారు. ఎర్రవల్లి నివాసంలో బుధవారం తనను కలిసేందుకు మహబూబాబాద్, మేడ్చల్, నల్గొండ జిల్లాల నుండి వచ్చిన కార్యకర్తలు నాయకులతో కేసీఆర్ సమావేశమయ్యారు. తెలంగాణ అస్థిత్వమే ప్రమాదంలో పడిన దిక్కుమొక్కు లేని చివరిదశ ఉద్యమకాలం నుంచి తెలంగాణ రాష్ట్ర సాధన, అటునుంచి పదేండ్ల ప్రగతి పాలన దాకా తాను ఎదుర్కున్న కష్టాలను కేసీఆర్ ఈ సందర్భంగా కార్యకర్తలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు తెలంగాణను అష్ట దిగ్బంధనం చేసిన సమైక్యవాద శక్తులు, వారి మీడియాతో సహా సమస్త రంగాలు.. వాళ్లు రాసిందే రాత గీసిందే గీతగా నడిచేదని గుర్తుచేశారు. అత్యంత శక్తివంతమైన ఆంధ్రా వ్యవస్థలను తట్టుకుంటూ, తెలంగాణ వ్యతిరేకతకు, సమైక్యవాదానికి సింబాలిక్‌గా ఉన్న నాటి పాలకుడు చంద్రబాబు నాయుడును ఎదిరించి నిలవడం అంటే ఆషామాషీ వ్యవహారం కాదన్నారు. అలాంటి సమైక్యవాద కుటిల వ్యవస్థలనే బద్దలుకొట్టి తెలంగాణను సాధించి..

..మిగతా 2 లో



### ఏఈఈ సివిల్ ఉద్యోగుల ఎంపిక జాబితా విడుదల చేయండి

- టీఎస్‌పీఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డికి కేటీఆర్ ఫోన్



### గ్రామ పంచాయతీలకు ఇప్పటివరకు చిల్లి గవ్వ ఇవ్వలేదు

- కాంట్రాక్టర్ల బిల్లులు చెల్లించేందుకే కాంగ్రెస్ ఉంది
- అభివృద్ధికి మాత్రం నిధులు ఇవ్వడం లేదు
- ఎమ్మెల్యే పాయల్ శంకర్

విశాలభారతి,స్టేట్ బ్యూరో:కాంగ్రెస్ ప్రభుత్వం కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వడానికి మాత్రమే పనికివస్తుందని, అభివృద్ధికి మాత్రం నిధులు ఇవ్వడం లేదని ఎమ్మెల్యే పాయల్ శంకర్ విమర్శలు చేశారు. నాంపల్లి బీజేపీ

..మిగతా 2 లో



## ఝార్ఖండ్ సీఎంగా హేమంత్ సోరెన్

### చంపయ్ సోరెన్ రాజీనామా

- హేమంత్ సోరెన్ మూడోసారి సీఎంగా ప్రమాణ స్వీకారం
- జనవరి 31న అక్రమాస్తుల ఆరోపణలతో ఈడీ అరెస్టు
- ఐదు నెలల తర్వాత బెయిల్ పై విడుదల

..మిగతా 2 లో

## పీసీసీ చీఫ్ ఎంపికకు బ్రేక్

- తీవ్ర పోటీ నెలకొనడమే కారణం
- మహేశ్ కుమార్ పేరు దాదాపు ఖరారు
- రంగంలోకి సీనియర్లు అడ్డుపుల్ల
- తమకే కావాలంటూ భట్టి, ఉత్తమ్ అభ్యర్థనలు
- ఆలోచనలో పడ్డ అధిష్ఠానం
- సీతక్క పేరు ప్రతిపాదించిన రేవంత్



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడి ఎన్నిక గురించి గత కొన్ని రోజులుగా కసరత్తు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ పదవికి బీసీ నేతను ఎంపిక చేయబోతున్నారని అందులో భాగంగానే మహేశ్ కుమార్ గౌడ్ పేరు దాదాపు ఫైనల్ అయిందని కూడా ఈ మధ్య వార్తలు వచ్చాయి. కానీ, పీసీసీ చీఫ్ ఎంపిక విషయంలో కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం కీలక నిర్ణయం తీసుకుంది. ఆ ప్రక్రియను కొద్ది రోజుల పాటు తాత్కాలికంగా వాయిదా వేయనున్నట్లుగా ప్రకటించింది.తెలంగాణ కొత్త పీసీసీ అధ్యక్షుడి నియామకం కోసం వివిధ నేతల పేర్లను పరిగణనలోకి తీసుకోగా.. రాష్ట్ర కాంగ్రెస్ నేతల మధ్య ఏకాభిప్రాయం కుదరలేదని తెలుస్తోంది. అందుకే ఆ ఎంపిక ప్రక్రియను ఏఐసీసీ వాయిదా వేసినట్టు సమాచారం. ఈ విషయంలో వారం రోజుల తర్వాత మరోసారి కదలిక వస్తుందని భావిస్తున్నారు. అప్పుడు మరోసారి టీపీసీసీ చీఫ్ ఎంపిక గురించి చర్చించాలని ఏఐసీసీ పెద్దలు నిర్ణయించారు. రాష్ట్ర కాంగ్రెస్ నేతల పరస్పర అంగీకారం తర్వాతే టీపీసీసీ చీఫ్ పేరును ప్రకటించే అవకాశం ఉన్నట్లు చెబుతున్నారు. తెలంగాణ పీసీసీ పదవి కోసం రేసులో ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్, నిజామాబాద్ మాజీ ఎంపీ మధుయాస్కీ గౌడ్, ఎంపీలు బలరాం నాయక్, సురేశ్ షెట్కార్, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ పేర్లు వినిపిస్తున్నాయి. మరోవైపు, ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వంలో కీలక పదవుల్లో ఉన్నటువంటి డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క కూడా టీపీసీసీ చీఫ్ పదవిని అడుగుతున్నట్లు చెబుతున్నారు. మొత్తానికి నేతల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో అధ్యక్ష పదవి ఎంపిక ప్రక్రియను వాయిదా వేసినట్లు చెబుతున్నారు

## గంజాయిపై సమాచారం ఇస్తే రూ. 2 లక్షలు

2 లో



# ప్రజావాణి అభాసుపాలు

మొదటిపేజీ తరువాయి

నుంచే ప్రజలు క్యూ లైన్లలో నిల్చుంటున్నారు. వివిధ రకాల సమస్యలతో రాష్ట్ర నలుమూలనుంచి వస్తున్నారు. ప్రజావాణిలో వస్తున్న సమస్యల్లో ముఖ్యంగా డబల్ బెడ్ రూమ్ ఇల్లు, ధరణి సమస్యలు, గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి వల్ల నష్టపోయిన వాళ్ళు, సంవత్సరాల తరబడి అపరిష్కృతంగా ఉన్న సమస్యలు, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ పథకం కింద కేటాయించిన స్థలాలను ఆక్రమించిన సమస్యలు, కాంట్రాక్ట్ నర్సులు, మాజీ సైనిక ఉద్యోగులు, వికలాంగులు ఇలా పలు రకాల సమస్యలతో ప్రజావాణికి వేలల్లో దరఖాస్తులు వస్తుంటాయి. వచ్చిన ప్రతి కంప్లైంట్ ని అధికారులు దగ్గరుండి నోట్ చేసుకొని వాటికి సత్వర పరిష్కారాన్ని చూపడానికి ఒక మెకానిజంని సిద్ధం చేశారు. ఆ తర్వాత వాటిని సంబంధిత శాఖలు, జిల్లాలు వారీగా సంబంధిత అధికారులకు పార్వర్డ్ చేస్తున్నారు. ఆపై వాటిని పట్టించుకున్న పాపాన పోవడం లేదు. కంప్లైంట్ రిజిస్టర్ అయినట్టుగా ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేసిన వెంటనే మొబైల్ ఫోన్లకి మెసేజ్ వస్తున్న వాటిని సంబంధిత అధికారులు మాత్రం పరిష్కారం చూపడం లేదన్న విమర్శలు బాధితుల్లో ఉన్నాయి. అనేకసార్లు అధికారులు చుట్టూ తిరిగిన తమ సమస్యలు ముందుకు జరగడం లేదంటున్నారు.

**ప్రజల్లో అసహనం**

ప్రజావాణిలో సమస్యలు పరిష్కారమవుతాయని ఎంతో ఆశతో ప్రజాభవన్ వస్తున్న ప్రజలకు నిరాశే ఎదురవుతుంది. నేరుగా ప్రజల నుంచి ఉన్నతాధికారులే ఫిర్యాదులు తీసుకుంటున్నా సకాలంలో సమస్యలు పరిష్కారం కావడం లేదని బాధితులు వాపోతున్నారు. పార్లమెంట్ ఎన్నికల కారణంగా కొన్ని రోజులపాటు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించలేదు. ఎన్నికల ప్రక్రియ పూర్తిగా ముగియడంతో ప్రజావాణి కార్యక్రమాన్ని తిరిగి ప్రారంభించారు. ప్రజల నుంచి ఫిర్యాదులను నేరుగా స్వీకరిస్తున్నారు. ఇందులో అత్యధికంగా గత సమస్యలపై ఫిర్యాదులు ఇచ్చినవారే ఉంటున్నారని అధికారులే చెబుతున్నారు. అంటే గతంలో ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులు పరిష్కారం కావడం లేదని స్పష్టమవుతోంది. ఫిర్యాదులపై కిందిస్థాయిలో జాప్యం జరుగుతుందనే ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ పలుమార్లు తిరిగినా చిన్నచిన్న సమస్యలు కూడా పరిష్కరించడం లేదని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

**11 సార్లు దరఖాస్తు చేసుకున్నా..**

11 సార్లు ప్రజావాణికి వచ్చినా సీఎం రేవంత్ రెడ్డి కలిసింది లేదు. నా బాధ పట్టించుకునే నాథుడే లేడు. మహబూబ్ నగర్ వాసినైనా నాకే న్యాయం చేయట్లేదు. అధికారంలోకి ఇన్ని నెలలు అవుతున్నా సీఎం ఏమైనా చేసిండా. తమ సమస్యలు పరిష్కారం కావడం లేదు. ఇది ప్రజావాణి వద్ద సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లా నుంచి వచ్చిన రైతు తన ఆవేదనను వ్యక్తం చేశారు.

# అవినీతిపై రాజీలేని పోరు

మొదటిపేజీ తరువాయి

జగ్‌దీప్ ధన్‌ఖడ్, ప్రధాని మోదీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. దేశాన్ని అవినీతి నుంచి విముక్తి చేయడానికి తాను చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పునరుద్ఘాటించారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై బుధవారం రాజ్యసభలో జరిగిన చర్చకు సమాధానం ఇచ్చిన ప్రధాని మరోసారి విపక్షాలపై మండిపడ్డారు. విపక్షాల అజెండాను ప్రజలు తిరస్కరించారని మోదీ అన్నారు. తమ దృష్టి అభివృద్ధిపైనేకాని ఓటు బ్యాంకు రాజకీయాలపై కాదన్నారు. రాజ్యాంగం అనే పదం కాంగ్రెస్‌కు సరిపోదన్న ప్రధాని ఎమర్జెన్సీ సమయంలో ఆ పార్టీ చేసిన రాజ్యాంగ సవరణలను గుర్తు చేశారు. రాజ్యాంగ ప్రతులను ప్రదర్శించడం ద్వారా కాంగ్రెస్ తాము చేసిన చెడుపనులను దాచేందుకు యత్నిస్తోందని విమర్శించారు. విపక్షాల హయాంలో రిమోట్ కంట్రోల్ పాలన నడిచేదంటూ సోనియా గాంధీని ఉద్దేశిస్తూ ఎద్దేవా చేశారు. గత పదేళ్లలో భారతీయ జనతాపార్టీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వ పనితీరును చూసే ప్రజలు మూడోసారి అధికారం ఇచ్చారని తెలిపారు. 140 కోట్ల మంది ప్రజలు ఇచ్చిన తీర్పును ప్రతిపక్షాలు జీర్ణించుకోలేకపోతున్నాయని ప్రధాని విమర్శించారు. "స్వతంత్ర భారత చరిత్రలో, పార్లమెంటరీ ప్రజాస్వామ్య ప్రయాణంలో అనేక దశాబ్దాల తర్వాత దేశ ప్రజలు ఒక ప్రభుత్వానికి వరుసగా మూడోసారి ప్రజలకు సేవ చేసే అవకాశం ఇచ్చారు. పదేళ్లు దేశాన్ని పాలించిన తర్వాత ఒక ప్రభుత్వం తిరిగి ఎన్నికకావడం 60 ఏళ్ల తర్వాత ఇదే తొలిసారి. 6 దశాబ్దాల తర్వాత జరిగిన ఈ ఘటన అసామాన్యమైనది. కొందరు ఉద్దేశపూర్వకంగా దేశ ప్రజలు తీసుకున్న ఈ మహత్తర నిర్ణయంపై మసిపూయాలని చూస్తున్నారు." అని మోదీ అన్నారు. వారికి పూర్తి స్వేచ్ఛ అవినీతిని అణచివేసేందుకు ప్రభుత్వ సంస్థలకు పూర్తి స్వేచ్ఛనిచ్చినట్లు ప్రధాని మోదీ చెప్పారు. అవినీతి, నల్లధనంపై మరింత ఉక్కుపాదం మోపుతామన్న మోదీ తప్పు చేసిన వారు ఎవరూ తప్పించుకోలేరన్నారు."అవినీతికి వ్యతిరేకంగా పోరాటమనేది నాకు ఎన్నికల గెలుపు, ఓటములకు కొలమానం కాదు. ఎన్నికల్లో గెలవడానికి లేదా ఓడిపోవడానికి నేను అవినీతిపై పోరాడటం లేదు. ఇది నా మిషన్, ఇది నా దృఢవిశ్వాసం. అవినీతి అనేది ఒక చెదపురుగు దేశాన్ని నాశనం చేసిందని నేను నమ్ముతున్నాను. ఈ దేశాన్ని అవినీతి నుంచి విముక్తి చేయడానికి, సామాన్య ప్రజల మనస్సులలో అవినీతిపై ద్వేషాన్ని పెంచడానికి నేను చిత్తశుద్ధితో పనిచేస్తున్నాను." అని మోదీ స్పష్టం చేశారు.మణిపుర్ అంశంపైనా స్పందించిన ప్రధాని.. ఆ అంశంపై రాజకీయాలు చేయడం ఆపాలని విపక్షాలకు హితవు పలికారు. ఈశాన్య రాష్ట్రం మణిపుర్‌లో శాంతి స్థాపనకు తమ ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. ఆ రాష్ట్రంలో ప్రస్తుతం హింసాత్మక ఘటనలు తగ్గుముఖం పడుతున్నాయని చెప్పారు. కాంగ్రెస్ హయాంలో మణిపుర్‌లో పదిసార్లు రాష్ట్రపతి పాలన విధించారని ప్రధాని గుర్తుచేశారు. ఇలాంటి విద్వేష రాజకీయాలను ఏదో ఒక రోజు మణిపుర్ ప్రజలు తిరస్కరిస్తారని కాంగ్రెస్‌ను మోదీ హెచ్చరించారు.

ప్రధాని మోదీ ప్రసంగంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ విపక్షాలు సభలో ఆందోళన చేపట్టాయి. ప్రతిపక్ష నేతకు మాట్లాడే అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ విపక్ష ఎంపీలు గట్టిగా నినాదాలు చేశారు. వారి ఆందోళన నడుమే మోదీ ప్రసంగం కొనసాగించగా ప్రతిపక్ష ఎంపీలు సభ నుంచి వెళ్లిపోయారు. దీనిపై ఛైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్, ప్రధాని మోదీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.వారు రాజ్యాంగ స్ఫూర్తిని కాలరాస్తున్నారంటూ ఛైర్మన్ ధన్‌ఖడ్ దుయ్యబట్టారు. అబద్ధాలను ప్రచారం చేస్తున్న వారు నిజాలను వినలేకపోతున్నారని ప్రతిపక్ష సభ్యులను ఉద్దేశించి మోదీ వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో ఓడిన విపక్షాలు ఇప్పుడు నినాదాలు చేస్తూ పారిపోతున్నాయని ఎద్దేవా చేశారు.





# ఝార్ఖండ్ సీఎంగా హేమంత్ సోరెన్

- చంపయ్ సోరెన్ రాజీనామా
- మంత్ సోరెన్ మూడోసారి సీఎంగా ప్రమాణ స్వీకారం
- జనవరి 31న అక్రమాస్తుల ఆరోపణలతో ఈడీ అరెస్టు
- ఐదు నెలల తర్వాత బెయిల్ పై విడుదల

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**

ఝార్ఖండ్ ముఖ్యమంత్రిగా హేమంత్ సోరెన్ మూడోసారి బాధ్యతలు చేపట్టేందుకు రంగం సిద్ధమైంది. ప్రస్తుత ముఖ్యమంత్రి చంపయ్ సోరెన్ రాజీనామా సమర్పించిన నేపథ్యంలో ఆయనకు లైన్ క్లియర్ అయ్యినట్లే. జేఎంఎం నేతృత్వంలోని కూటమికి చెందిన ఎమ్మెల్యేలు, జేఎంఎం కార్య నిర్వాహక అధ్యక్షుడు హేమంత్ సోరెన్‌ను సభా పక్షనేతగా ఎన్నుకున్నట్లు తెలుస్తోంది. ఝార్ఖండ్ ముఖ్యమంత్రి చంపయ్ సోరెన్ నివాసంలో జరిగిన భేటీలో హేమంత్ సోరెన్ సోదరుడు బసంత్, భార్య కల్పనతో పాటు ఝార్ఖండ్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ గులాం అహ్మద్మీర్ సహా కూటమి నేతలందరూ హాజరయ్యారు. ఈ సమావేశంలో తమ శాసనసభా పక్ష నేతగా హేమంత్ సోరెన్‌ను ఎన్నుకోవాలని ఏకగ్రీవంగా నిర్ణయించామని ఎమ్మెల్యేలు తెలిపారు. చంపయ్ సోరెన్ స్థానంలో హేమంత్ సోరెన్‌ను సీఎంగా ఎన్నుకోవాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు జేఎంఎం పార్టీ తెలిపాయి. హేమంత్ సోరెన్ మూడోసారి సీఎంగా ప్రమాణ స్వీకారం చేస్తే ఝార్ఖండ్‌కు 13వ ముఖ్యమంత్రి అవుతారు.

హేమంత్ సోరెన్ ఝార్ఖండ్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అధికారిక రికార్డులను తారుమారు చేయడం, కల్పిత లావాదేవీలు, నకిలీ పత్రాలతో కోట్లాది రూపాయల విలువైన భూమిని సంపాదించడం ద్వారా అక్రమ ఆదాయాన్ని సంపాదించారని ఈడీ ఆరోపించింది. ఆ నేపథ్యంలో ఆయన్ను ఈ ఏడాది జనవరి 31న అరెస్టు చేసింది. దీనితో ఆయన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. మనీలాండరింగ్ కేసులో సోరెన్ పలుమార్లు బెయిల్ కోసం దరఖాస్తు చేసుకున్నా ఎదురుదెబ్బలు తగిలాయి. తాజాగా ఝార్ఖండ్ హైకోర్టు సోరెన్కు బెయిల్ ఇచ్చింది.

# గ్రామ పంచాయతీలకు ఇప్పటివరకు చిల్లి గవ్వ ఇవ్వలేదు

మొదటిపేజీ తరువాయి

రాష్ట్ర కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు గడిచినా పాలన గాడిలో పడలేదన్నారు. కనీస అవసరాలు తీర్చుకోలేని స్థితిలో గ్రామపంచాయతీలు ఉన్నాయని విమర్శలు చేశారు. రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం వచ్చిందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం ఈవిషయాన్ని బయటపెట్టాలని పాయల్ శంకర్ డిమాండ్ చేశారు. లేదంటే తీవ్ర సమస్య ఎదుర్కొనే అవకాశం ఉందని సూచించారు. ఇంటి పన్నును సైతం డ్రా చేసుకోకుండా పంచాయతీలను ఇబ్బంది పెడుతున్నారని ఎమ్మెల్యే విమర్శలు చేశారు. ఆరు నెలల్లో చిల్లి గవ్వ కూడా గ్రామపంచాయతీలకు ఇవ్వలేదన్నారు. గ్రామ పంచాయతీ సిబ్బంది వేతనాలు కూడా ఇవ్వలేదని, చిన్న చిన్న రిపేర్లకు కూడా ఒక్క రూపాయి కేటాయించలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. కేంద్రం ఇచ్చిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం వాడుకుందని విమర్శలు చేశారు. గత ప్రభుత్వం బలవంతంగా గ్రామపంచాయతీలకు ట్రాక్టర్లను అంటగట్టిందని మండిపడ్డారు. ప్రస్తుతం వాటికి ఈఎంఐ చెల్లించలేక, డీజిల్ పోసి నడపలేక సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ నుంచి 5 శాతం నిధులు కూడా సంక్షేమానికి ఖర్చు చేయలేదని పాయల్ శంకర్ ధ్వజమెత్తారు. గత ప్రభుత్వం లాగే రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ప్రజలకు చెప్పకుండా ఈ ప్రభుత్వం కూడా దాచిపెడుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన తప్పులను వెంటనే సరిదిద్దుకుని.., కేంద్రం ఇచ్చిన నిధులను పంచాయతీలకు వెంటనే నిధులు విడుదల చేయాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా ఆదిలాబాద్ లో ఎయిర్ ఫోర్స్ స్టేషన్ ఏర్పాటుచేయాలని కేంద్రాన్ని కోరినట్లు ఆయన తెలిపారు. దీనిపై కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాత్ సింగ్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. 30 ఏండ్లుగా ఆదిలాబాద్ లో సిమెంట్ ఫ్యాక్టరీ మూతపడి ఉందని, దాన్ని కూడా పున:ప్రారంభించాలని కోరినట్లు పాయల్ శంకర్ తెలిపారు.



# 15 నెలల్లో బీఆర్ఎస్ ఉంటుందా?



మొదటిపేజీ తరువాయి

బీఆర్ఎస్ 15 నెలలైనా ఉంటుందా? లేదా అనేది ప్రశ్నార్థకంగా ఉందన్నారు. తమ పార్టీకి చెందిన 15 మంది ఎమ్మెల్యేలనైనా పార్టీ మారకుండా చూసుకోవాలని సూచించారు. నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్.. అధికారంలో ఉన్నప్పుడు పక్క రాష్ట్రాల ముఖ్యమంత్రులెవరితో సరిగ్గా లేరనే విషయాన్ని రఘునందన్ రావు గుర్తుచేశారు. తెలంగాణ ప్రజలెవరూ బీఆర్ఎస్ మాటలను పట్టించుకునే స్థితిలో లేరన్నారు. రోజమ్మ ఇంట్లో చేపల పులుసుపై ఉన్న శ్రద్ధ కేసీఆర్ కు తెలంగాణ సమస్యలపై లేకపోయిందని చురకలంటించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు హరీశ్ రావు ఏరోజు ఏడు మండలాల గురించి మాట్లాడలేదని, ఇప్పుడు ఆయన మాటలు దయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందని రఘునందన్ రావు విమర్శలు చేశారు. ఈనెల చివర్లో బడ్జెట్ సమావేశాలు ఉన్నాయని, ఆలోపు ఇంకో 15 మంది ఎమ్మెల్యేలు పోకుండా బీఆర్ఎస్ నేతలు ఆపుకోవాలని సూచించారు. బీఆర్ఎస్ కు ప్రజలు కంపల్సరీ రిటైర్మెంట్ సర్వీస్ ఇచ్చారన్నారు.

తమ పార్టీలో రేవంత్ రెడ్డిలా గుంపు మెస్త్రీలెవరు లేరని, చదువుకున్న వాళ్ళు మాత్రమే సీఎంకు చురకలంటించారు. అధికారంలోకి వచ్చి ఏడు నెలలయ్యాక కమిటీలు వేసి కాలయాపన చేస్తున్న సీఎం రేవంత్.. ఇన్నాళ్లకు కమిటీ, కమీషన్ వేయాలని ఆలోచించడం దురదృష్టకరమని చురకలంటించారు. రాహుల్ గాంధీ విడుదల చేసిన అభయహస్తం, వరంగల్ డిక్లరేషన్ మేనిఫెస్టో పత్రాలను ఎంపీ రఘునందన్ రావు మీడియాకు చూపించారు. తొలుత రైతు రుణమాఫీ చేస్తామని సీఎం చెప్పారని, 9 నెలలు అయితే పిల్లలు పుడతారని, కానీ రుణమాఫీ మాత్రం అయ్యేలా లేదంటూ ఎద్దేవాచేశారు. డిసెంబర్ 9నే ఎందుకు కమిటీ వేయలేదో సమాధానం చెప్పాలని ఆయన ప్రశ్నించారు. ఇందిరమ్మ రైతు భరోసా ఇవ్వకుంటే ముక్కు నేలకు రాస్తా అని సీఎం కొత్తగూడెం జనజాతర సభలో మాట్లాడారని, ఆయన్ని తాను ముక్కు నేలకు రాయమని ఆగట్లేదని, రైతు భరోసా ఎక్కడని అడుగుతున్నామన్నారు. పంట రుణం ఒక్క రూపాయి కట్టొద్దని, రూ.2 లక్షల రుణ మాఫీ చేస్తానని జహీరాబాద్ సభలో చెప్పారన్నారు. సాగు భూమికి తప్పని సరిగా రైతు భరోసా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఒక రైతు తన భూమిని కాంగ్రెస్ నాయకులు కబ్జా చేశారని వీడియో తీసి మరీ ఆత్మహత్యకు పాల్పడ్డారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు.

పాతబస్తీలో బిల్లులు వసూలు చేసే దమ్ము రాష్ట్ర ప్రభుత్వానికి లేకంటే టెండర్లు పిలవాలని రఘునందన్ రావు సూచించారు. అలా కాకుండా బిల్లుల వసూలు బాధ్యతలు అదానికి ఇవ్వడమేంటని ఆయన ప్రశ్నించారు. ఓల్డ్ సిటీలో బిల్లులు వసూల్ చేసే దమ్ము కాంగ్రెస్ కు లేదా అని ఎంపీ నిలదీశారు. వారికి ఎలా వసూలు చేయాలనేది ఐడియా లేకుంటే అఖిలపక్షం మీటింగ్ ఏర్పాటు చేసి బిల్లులు ఎలా వసూలు చేయాలనే అంశంపై అభిప్రాయం తీసుకోవాలని రఘునందన్ రావు సూచించారు. ఢిల్లీలో పీసీసీ కోసం ఐదు రోజులు ఉంటారా? అంటూ ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇచ్చిన హామీలకు డబ్బులు ఎలా కూడబెట్టాలని అడగవచ్చు కదా అంటూ నిలదీశారు. కాంగ్రెస్ కు ఎంత సేపు రాజకీయాలు తప్ప అబివృద్ధి గురించి ఏమాత్రం ఆలోచించన లేదని ఫైరయ్యారు

# గంజాయిపై సమాచారం ఇస్తే రూ. 2 లక్షలు

- నార్కోటిక్స్ పోలీసులు కీలక నిర్ణయం.
- డ్రగ్స్, సైబర్ నేరాలను రాష్ట్రం నుంచి తరిమికొట్టాలి

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

రాష్ట్రంలో డ్రగ్స్ నిర్మూలించడానికి తెలంగాణ నార్కోటిక్స్ పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. 100 కిలోల కంటే ఎక్కువ గంజాయి స్మగ్లింగ్ గురించి సమాచారం ఇచ్చిన వారికి రూ. 2 లక్షల నగదు బహుమతి ఇస్తామని ప్రకటించారు. సమాచారం ఇవ్వాలి అనుకున్నవాళ్లు 8712671111 నంబర్‌కు కాల్ చేయాలని పోలీసులు సూచించారు. డ్రగ్స్, సైబర్ నేరాలను రాష్ట్రం నుంచి తరిమికొట్టాలని, అందుకోసం ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా విస్తృత ప్రచారం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కోరిన సంగతి తెలిసిందే. డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమంలో భాగస్వామి అయిన మెగాస్టార్ చిరంజీవిని ప్రత్యేకంగా అభినందించారు. ఆయనలా హీరో, హీరోయిన్లు స్వచ్ఛందంగా ముందుకొచ్చి పౌరులకు అవగాహన కల్పించాలని కోరారు. మీడియా ఫోకస్ రాజకీయ అంశాలకే పరిమితం కాకూడదని, డ్రగ్స్, సైబర్ నేరాలపైనా దృష్టిసారించాలని రేవంత్‌రెడ్డి సూచించారు. ఈ యజ్ఞం విజయవంతమయ్యేందుకు పౌరసంబంధాలశాఖ, పోలీసు, ఎక్సైజ్, ఫైర్, థియేటర్ యజమానులు, సినిమా ప్రముఖులు, మీడియా ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డ్రగ్స్, సైబర్ నేరాలపై చిత్తశుద్ధితో పనిచేసే పోలీసులకు పదోన్నతులు, రివార్డులు ఇస్తామని తెలిపారు. ప్రపంచం ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య సైబర్ క్రైమ్స్, డ్రగ్సేనని సీఎం తెలిపారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన నేరాలు, చిన్నారులపై అఘాయిత్యాలు డ్రగ్స్ మత్తులో జరిగినవేనని పేర్కొన్నారు. ఉద్యమాలకు కేరాఫ్‌గా ఉన్న తెలంగాణ డ్రగ్స్‌కు బానిస కావొద్దని పిలుపునిచ్చారు.



# నిత్యం ప్రజాసేవలో ఉంటేనే అవకాశాలు

- పదవి కాలం ఉగాది పచ్చడి లాగ తీపి , చేదు ఉంటుంది
- రాజకీయాలకు అతీతంగా సమస్యలు పరిష్కరిద్దాం
- మండల పరిషత్ ఆత్మీయ సత్కార కార్యక్రమాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** మండల ప్రజా పరిషత్ సభ్యుల 5 సంవత్సరాల పదవీకాలం ముగుస్తుండడంతో హుస్నాబాద్ నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో జరిగిన ఆత్మీయ సత్కార కార్యక్రమాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని చిగురు మామిడి, సైదాపూర్ , కోహెడ మండల కేంద్రాల్లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన సభలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజా జీవితంలో ఎన్నికల వరకే రాజకీయాలు అని ఎన్నికల తర్వాత అభివృద్ధి ప్రజా సమస్యల్లో భాగస్వామ్యం కావడమే రాజకీయ నాయకుడి లక్ష్యమని తెలిపారు. పదవి కాలం పూర్తి చేసుకున్న ఎంపిపి , జడ్పీటీసీ,ఎంపిటిసి లకు అభినందనలు,శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్ లో మరిన్ని పదవుల్లో ఎదగాలని కోరారు. రాజకీయాల్లో ఉండాలనుకునే వారు నిత్యం ప్రజా సేవలో ప్రజాస్వామ్య పద్ధతిలో ఉండాలని సూచించారు. మాజీలు అయిన తరువాత కూడా గౌరవం దక్కేలా వ్యవహార శైలి ఉండాలనీ సూచించారు. రాజకీయాల్లో ఎవరు శాశ్వతం కాదని అవకాశం వచ్చినప్పుడు ఉపయోగించుకోవాలని సూచించారు. రాజకీయ జీవితంలో పూర్తి చేసిన పనులు చేయని పనులు ఉగాది పచ్చడి వలె తీపి ,చెదులగా ఉండాలని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ప్రజల సమస్యలు పరిష్కరిద్దామని సూచించారు. తమది నియంతృత్వం ప్రభుత్వం కాదని ప్రజా పాలన ద్వారా ప్రజా ప్రభుత్వాన్ని అందిస్తున్నామన్నారు.. విద్యా ,వైద్యం ,వ్యవసాయం పైనే తన ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు. నియోజకవర్గంలో గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తిచేసి వ్యవసాయానికి నీళ్ళు అందించడమే తన లక్ష్యం అన్నారు. కాలువలకు జరుగుతున్న సర్వేలో రైతులు సహకరించాలని కోరారు. అటు ఆత్మీయ సత్కారం తో పాటు కోహెడ ,చిగురు మామిడి మండలాల సర్వసభ్య సమావేశంలో పాల్గొని మండల అభివృద్ధి రోడ్లు ,విద్యా ,వైద్యం , వ్యవసాయం,విద్యుత్ తదితర అంశాలపై అధికారులను ఆరా తీశారు.చిగురు మామిడి మండలంలో జాతీయ చిహ్నం స్థూపాన్ని ఆవిష్కరించారు.. వీటితో పాటు సైదాపూర్ మండల ప్రజా పరిషత్ కార్యక్రమంలో వన మహోత్సవం లో పాల్గొని అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఆత్మీయ సమావేశాల్లో కోహెడ , చిగురు మామిడి, వె. సైదాపూర్ మండల ఎంపిపి లు ,జడ్పీటిసి లు ,ఎంపిటిసి లు వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# సమైక్యవాదులను ఎదుర్కొన్నాం

మొదటిపేజీ తరువాయి

కలబడి నిలబడిన తెలంగాణ సమాజం, భవిష్యత్తులో ఎలాంటి ప్రతిబంధక పరిస్థితులనైనా అధిగమిస్తుందని భరోసా వ్యక్తం చేశారు. గెలుపు ఓటములకు అతీతంగా తెలంగాణ సమాజం మనకు ఎల్లవేళలా అండగా ఉందని, భవిష్యత్తులోనూ ఉంటుందని కార్యకర్తల జై తెలంగాణ నినాదాల నడుమ కేసీఆర్ ప్రకటించారు.శత్రువుల ప్రత్యర్థుల కుటిల యత్నాలను అధిగమిస్తూ అప్రతిహతంగా కొనసాగుతున్న బీఆర్ఎస్ విజయ ప్రస్థానంలో నిన్నటి ఓటమితో దిష్టి తీసినట్టయిందని, తిరిగి పునరుత్తేజంతో మరింతగా ప్రజాదరణను కూడగట్టాలని పిలుపునిచ్చారు. ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఇచ్చిన అలవిగాని హామీలు అమలు చేయడం చేతగాక పలురకాల జిమ్మిక్కులతో ప్రజలను పక్కదారి పట్టిస్తూ పబ్బం గడుపుకుంటున్నదని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ నైజం మరోసారి అర్థమైన ప్రజలు, ఓటేసి పొరపాటు చేశామని నాలుక కరుసుకుంటున్నారని కేసీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణలో మున్నెన్నడూ లేనివిధంగా ప్రశాంతమైన పాలన ద్వారా పదేండ్లపాటు సంక్షేమం అభివృద్ధిని అందిస్తూ అన్ని తీర్లా అండగా నిలబడ్డ బీఆర్ఎస్ పార్టీని తిరిగి తెలంగాణ సమాజం కోరుకుంటున్నదని కేసీఆర్ తెలిపారు. కేసీఆర్ మీద ద్వేషంతో, అసంబద్ధ ప్రకటనలతో ప్రజా ఆకాంక్షలకు విరుద్ధంగా నడుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం మీద ప్రజలు తిరుగబడే రోజులు త్వరలోనే రానున్నాయని స్పష్టం చేశారు. తన చేష్టలతో తానే ప్రజలచేత ఛీ కొట్టించుకోవడమే 50 ఏండ్ల కాంగ్రెస్ వైఖరి అనీ, ఈ నేపథ్యంలో ప్రజలు అనతికాలంలోనే కాంగ్రెస్ పాలనపై విరక్తి చెందారనే విషయం క్షేత్రస్థాయిలో కనిపిస్తున్నదని సోదాహరణలతో కేసీఆర్ వివరించారు. 'మరికొద్ది రోజుల్లోనే టార్చ్‌లైట్ పట్టుకొని జనం దోలాడుకుంటా బీఆర్ఎస్ పార్టీకోసం వస్తారని' కేసీఆర్ ఆశాభావం వ్యక్తం చేస్తూ, అప్పుడిదాక ఓపికతో ప్రజా సమస్యల పైన పోరాడుతూ వారికి అందుబాటులో ఉండాలని కార్యకర్తలకు అధినేత కేసీఆర్ పిలుపునిచ్చారు

# రియల్ ఎస్టేట్ సేల్స్ ట్రైనీ యువతిపై ఇద్దరు అత్యాచారయత్నం,కేసు నమోదు

**శేరిలింగంపల్లి, విశాలభారతి:**

మహిళల కోసం ప్రభుత్వం ఎన్ని చట్టాలు తీసుకువచ్చినా.. పోలీసులు కఠిన చర్యలు చేపట్టినా దారుణాలు జరుగుతూనే ఉన్నాయి. తాజాగా మియాపూర్ లో దారుణం జరిగింది. ఓ యువతిపై రియల్ ఎస్టేట్ సేల్స్ కంపెనీకి చెందిన ఇద్దరు ఎగ్జిక్యూటివ్‌లు అత్యాచార యత్నానికి పాల్పడ్డారు. ఉద్యోగం కోసం కడప నుంచి హైదరాబాద్‌కు వచ్చిన ఆమె ఉప్పల్‌లో నివాసం ఉంటూ.. మియాపూర్‌లోని ఓ రియల్ ఎస్టేట్ కంపెనీలో సేల్స్ ట్రైనీగా పనిచేస్తోంది. అదే కంపెనీలో సేల్స్ ఎగ్జిక్యూటివ్‌లుగా పనిచేస్తున్న సంగారెడ్డి, జనార్ధన్‌లు యువతికి సైట్ చూపిస్తామంటూ కారులో తీసుకెళ్లారు. సైట్‌కు వెళ్లిన తర్వాత అక్కడ సంగారెడ్డి, జనార్ధన్..యువతిపై అత్యాచారానికి యత్నించారు. వారి బారి నుంచి తప్పించుకున్న యువతి, ఉప్పల్ పోలీసులను ఆశ్రయించింది. జీరో ఎఫ్ఐఆర్ కింద కేసు నమోదు చేసిన పోలీసులు అక్కడి నుండి మియాపూర్‌కు కేసు బదిలీ చేశారు. సీఐ దుర్గ రామలింగ ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.



# ప్రతి విద్యార్థి ఉన్నతంగా ఎదగాలి

**- విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ లను పంపిణీ చేసిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**




**శేరిలింగంపల్లి,విశాలభారతి:** ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కార్పొరేట్ పాఠశాలకు ధీటుగా పోటీ పడి చదవి మంచి ఫలితాలు సాధించాలని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని సురభి కాలనీలో చుట్టుపక్కన ప్రాంతలలో నివసిస్తున్న పేద కుటుంబానికి చెందిన విద్యార్థుల భవిష్యత్తు కొరకు నాడు స్టేట్ సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్ పర్సన్ సుజాత నాగేందర్ యాదవ్ ల సొంత ఖర్చులతో నిర్మించబడిన ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ లను కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ బుధవారం పంపిణీ చేశారు.ఈ మేరకు పాఠశాలలో విద్యార్థులు చదువుతో పాటుగా మానసిక ఉల్లాసంగా ఉండాలని ఏర్పర్చిన మెటల్ ప్లే గ్రౌండ్ పరికరాలను కార్పొరేటర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గారు మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులకు మెరుగైన విద్య అందించడమే నా లక్ష్యంగా స్కూల్ నిర్మించడం జరిగిందని అన్నారు. ప్రతిఒక్క విద్యార్థి ఉన్నతమైన చదువులు చదివి, ఉన్నతమైన పదవులను అధిరోహించాలని ఆకాక్షించారు. విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలతో విద్యను అందిస్తున్న ఉపాధ్యాయులను కార్పొరేటర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, పాఠశాల హెచ్ఎం గంగాధర్ రావు, ఎం యు దేవదాసు, ఎస్ఎంసి చైర్మెన్ బస్వరాజ్, వార్డ్ మెంబర్ అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మెన్ శ్రీకళ, గోపాల్ యాదవ్, ఉపాధ్యాయులు అశ్రఫ్, మల్లికాంబ, షఫీ, సబియా, తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా ప్రపంచ మెకానికల్ దినోత్సవం

**- కేక్ కట్ చేసిన బోయిన్ పల్లి టువీలర్స్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్**




**విశాలభారతి, కంటోన్మెంట్ :** ప్రపంచ మెకానికల్ దినోత్సవం బుధవారం నాడు బోయిన్ పల్లిలో టువీలర్స్ మెకానికల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బోయిన్ పల్లి కంసారీ బజార్ లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. మెకానికులు కేకు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధి డి.శ్రీనివాస్ మెకానిక్ మాట్లాడుతూ మెకానికల్ అనేది శక్తి ,కదలికలను కలిగి ఉండే భౌతిక యంత్రాల అధ్యయనం.ప్రపంచ మెకానిక్స్ డే అనేది మెకానిక్ నిపుణులు అందించే సేవను గుర్తించడానికి కేటాయించిన రోజు ఆయన అన్నారు.మెకానికులు అందరూ ఒకచోట కలిసి కేక్ కట్ చేసుకుని ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బోయినపల్లి టూవీలర్ మెకానికల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం.మహేష్ జనరల్ సెక్రెటరీ ఎం.డి హైమదు హుస్సేన్, ట్రెజరీ సిహెచ్.మురళి రెడ్డి, డి.శ్రీనివాస్, వేణు,డేవిడ్,రఫ్తా తదితరులు పాల్గొన్నారు.




# ఇంజనీరింగ్ సిండికేట్ వ్యాపారాన్ని అడ్డుకోవాలి

**- ఇంజనీరింగ్ విద్యని దూరం చేస్తున్న కళాశాల చర్యలు తీసుకోండి.**

**- తెలంగాణ స్టూడెంట్స్ పొలిటికల్ జాక్ స్టేట్ ప్రెసిడెంట్ వలిగొండ నరసింహ**

**సికింద్రాబాద్, విశాలభారతి:** ఇంజనీరింగ్ విద్యను సిండికేట్ గా మారి, ఆర్థికంగా వెనుకబడిన గ్రామీణ ప్రాంత ప్రతిభగల విద్యార్థులను, ఉన్నత విద్యకు దూరం చేస్తున్న ఇంజనీరింగ్ కాలేజీలపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని ఉన్నత విద్య మండలి సెక్రటరీ ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేశ్వర్ కి తెలంగాణ స్టూడెంట్స్ పొలిటికల్ జాక్ నాయకుల బృందం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వలిగొండ నరసింహ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఇంజనీరింగ్ కళాశాలలో, అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం కాకముందే ఐఐటి కళాశాలలో ర్యాంకులు వచ్చినటువంటి విద్యార్థుల చేత ఇంజనీరింగ్ కాలేజీల యాజమాన్యాలు సిండికేట్ గా మారి చేస్తున్నాయని అవేదన వ్యక్తం చేశారు. ఇంజనీరింగ్ ఉన్నత విద్యను దూరం చేస్తున్న కళాశాల యజమాన్యాలపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని, అన్ని అడ్మిషన్లు ఆన్లైన్లో జరిగే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ఉన్నత విద్య మండలి సెక్రటరీ కోరారు. కార్యక్రమంలో తెలంగాణ స్టూడెంట్స్ పొలిటికల్ జాక్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ పేర్ల బాలు , స్టేట్ సెక్రటరీ మామిడాల రవికుమార్ ఓయూ విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# మహిళలకు ఇస్తామన్న రూ.2500 ఏవి?

- కాలేజీలకు వెళ్లే వారికి స్కూటీలేవి?
- మహిళలకు ఇస్తామన్న రూ.4 వేల పెన్షన్ బకాయి ఇంకెప్పుడు చెల్లిస్తారు
- బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి



విశాలభారతి,హైదరాబాద్ :రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలకు ప్రతి నెల రూ.2500 ఇస్తామని చెప్పారని, ఇంకెప్పుడు ఇస్తారని బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ మహిళలకు ఇస్తామన్న హామీలు అమలుచేయాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్ ఉప్పల్ ఎమ్మార్వోకు ఆమె బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ మహిళా ద్రోహి ప్రభుత్వమని విమర్శలు చేశారు. రాష్ట్ర ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ మహిళలకు ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. పెళ్లి చేసుకునే ప్రతి ఆడబిడ్డకి రూ.1 లక్ష, తులం బంగారం, కాలేజీకి వెళ్ళే విద్యార్థినులకు స్కూటీ, ప్రతి విద్యార్థికి రూ.5 లక్షల విలువైన విద్యార్థి హామీ కార్డు ఇస్తామన్నారని, ఇంకెప్పుడు ఇస్తారని ఆమె ప్రశ్నించారు. మహిళలకు రూ.4 వేల పెన్షన్ బకాయిలు చెల్లిస్తామని చెప్పి కాంగ్రెస్ మోసం చేసిందని మండిపడ్డారు. ఎలాగైనా ప్రభుత్వం ఏర్పాటుచేయాలని నోటికి వచ్చిన హామీలన్నీ కాంగ్రెస్ ఇచ్చిందని, ఇప్పుడు అమలు చేయమంటే మాత్రం ఏమాత్రం పట్టించుకోనట్లుగా వ్యవహరిస్తోందని ఆమె ఆగ్రహం వ్యక్తంచేశారు.





# ఏఈఈ సివిల్ ఉద్యోగుల

- ఎంపిక జాబితా విడుదల చేయండి
- టీఎస్‌పీఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డికి కేటీఆర్ ఫోన్
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
టీఎస్‌పీఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫోన్ చేశారు. ఏఈఈ సివిల్ ఉద్యోగుల నియామకాలకు సంబంధించి ఎంపిక జాబితాను వెంటనే విడుదల చేయాలని ఈ సందర్భంగా కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. కేటీఆర్‌ను నంది నగర్‌లోని ఆయన నివాసంలో ఏఈఈ (సివిల్) రాసిన అభ్యర్థులు కలిశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నోటిఫై చేసిన 1180 పోస్టులకు పరీక్షలు జరిగాయి. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పరీక్షకు సంబంధించిన ఎంపిక జాబితాను పెండింగ్‌లో పెట్టింది. ఇదే విషయాన్ని అభ్యర్థులు కేటీఆర్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన కేటీఆర్.. విషయానికి సంబంధించి టీఎస్‌పీఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డితో మాట్లాడారు. సెలక్షన్ జాబితాను వెంటనే విడుదల చేయాలని ఈ సందర్భంగా కేటీఆర్ కోరారు. ఈ విషయమై కేటీఆర్ ఒక పత్రికా ప్రకటన కూడా విడుదల చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు నిర్వహించిన ఏఈఈ (సివిల్) పరీక్షకు సంబంధించి 1180 పోస్టులకు ఎంపిక జాబితాను ప్రకటించటంలో కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆ ప్రకటనలో ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు తుది జాబితాను విడుదల చేయటం లేదని పేర్కొన్నారు. అభ్యర్థులు తీవ్ర గందరగోళంలో ఉన్నారని, ప్రభుత్వం వెంటనే జాబితా ప్రకటించాలని కేటీఆర్ కోరారు.

**చేనేత కార్మికుడి హత్య .. ప్రభుత్వ హత్య- కేటీఆర్**

కాంగ్రెస్ సర్కారు పరిపాలనా వైఫల్యం వల్లే సిరిసిల్లలో మరో చేనేత కార్మికుడు ఆత్మహత్య చేసుకున్నాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి లేక ఉరి వేసుకుని పల్లె యాదగిరి అనే కార్మికుడు ఆత్మ హత్య చేసుకోవడంపట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇది ఆత్మహత్య కాదని, ముమ్మాటికీ ప్రభుత్వం చేసిన హత్యేనని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో చేనేత రంగం పూర్తిగా సంక్షోభంలో కూరుకుపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో చేనేతకు అందించిన చేయూతను అర్థాంతరంగా నిలిపివేయడంతోనే ఈ రంగంలో మరణమృదంగం మోగుతోందని ధ్వజమెత్తారు. ఆత్మహత్య చేసుకున్న చేనేత కుటుంబాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం వెంటనే రూ. 25 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. తెలంగాణలో పదేళ్ల తరువాత మళ్లీ నేతన్నల ఆత్మహత్యలు చోటు చేసుకుంటున్నాయని, మళ్లీ సమైక్యరాష్ట్రం నాటి సంక్షోభం తలెత్తిందని కొద్ది రోజుల క్రితం కేటీఆర్ పేర్కొన్న సంగతి తెలిసిందే. గత ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాలను, నేతన్నలకు ఆర్డర్లను కాంగ్రెస్ ప్రభుత్వం ఆపేసిందని కేటీఆర్ గుర్తు చేశారు. గతంలో అందిన ప్రతి కార్యక్రమాన్ని వెంటనే ప్రభుత్వం అమలు చేయాలి. కేవలం గత ప్రభుత్వంపై కక్షతో నేతన్నల ప్రాణాలు బలిపెట్టవద్దు. గతంలో నేతన్నలకు తమ పార్టీ, ప్రభుత్వం చేసిన కార్యక్రమాలను ప్రస్తావిస్తూ ఈ ఏడాది జూన్ 24వ తేదీన సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు.

# బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కట్టుదిట్టమైన చర్యలు

- ఆపరేషన్ ముస్కాన్ పదో సమన్వయ సమావేశం
- వెట్టి చాకిరీ నిర్మూలనలో ప్రజా భాగస్వామ్యం ఉండాలని
- సీపీ తరుణ్ జోషి ఐపీఎస్



**విశాలభారతి,హైదరాబాద్ :** సంతోషంగా చదువుకుంటూ ఆటపాటలతో సాగాల్సిన పిల్లల బాల్యాన్ని చిదిమేస్తున్న బాలకార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి ఐపీఎస్ పిలుపునిచ్చారు. నెరెడ్ మెట్ లోని రాచకొండ కమిషనరేట్ కార్యాలయంలో ఆపరేషన్ ముస్కాన్ పదో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తప్పిపోయిన పిల్లలను గుర్తించడం మరియు భిక్షాటన, బాలకార్మికులు, మానవ అక్రమ రవాణా, వెట్టిచాకిరీ మొదలైనవాటిలో నిమగ్నమైన వారిని రక్షించే లక్ష్యంతో చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్ 10 పనితీరుపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ.. సమాజంలో బాలకార్మిక వ్యవస్థ ఒక వ్యాధిలాగా మారిందని, అది ఎంతో మంది అమాయక పిల్లల బాల్యాన్ని నాశనం చేస్తోందని పేర్కొన్నారు. ప్రధానంగా తల్లిదండ్రుల పేదరికం వల్ల పిల్లలు వెట్టిచాకిరీ కోరల్లో చిక్కుకుని తమ బంగారు భవిష్యత్తును కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితి ఎలా ఉన్నా, తమ పిల్లలను మాత్రం వెట్టిచాకిరీ కూపంలోకి నెట్టకూడదని, పిల్లల చదువు కోసం ప్రభుత్వం ఉచితంగా ఎన్నో కార్యక్రమాలు, పథకాలు అమలు చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వెట్టి చాకిరీ నిర్మూలనలో ప్రజా భాగస్వామ్యం ఉండాలని, ప్రజలు కూడా దాన్ని తమ నైతిక బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు. రాచకొండ పరిధిలో మానవ అక్రమ రవాణా మరియు బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని సీపీ పేర్కొన్నారు. మానవ అక్రమ రవాణా మీద ఉక్కు పాదం మోపుతున్నామని, ప్రత్యేక బృందాల ద్వారా ఎంతో మందిని రక్షించామని, కేసులు నమోదు చేశామని తెలిపారు. "ఆపరేషన్ ముస్కాన్10" ద్వారా నిరాశ్రయులైన పిల్లలను మరియు భిక్షాటనలో చిక్కుకున్న పిల్లలు మరియు బాలకార్మికులను బలవంతంగా రక్షించడం మరియు పునరావాసం కల్పించడం లక్ష్యంగా 1 జూలై 2024 నుండి 31 జూలై 2024 వరకు ప్రత్యేక డ్రైవ్ చేపడతామన్నారు. ఇందుకోసం ఒక సబ్ ఇన్‌స్పెక్టర్, నలుగురు పోలీసు కానిస్టేబుల్‌లు ఉండేలా (ఒక మహిళా పోలీసు కానిస్టేబుల్‌తో సహా) ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ బృందాలు అక్రమ రవాణాలో చిక్కుకున్న పిల్లలను రక్షించి పునరావాసం కల్పిస్తాయి. వివిధ కారణాల వల్ల వారి కుటుంబాల నుండి విడిపోయిన లేదా తప్పిపోయిన పిల్లలను గుర్తించడానికి "దర్పన్" అనే ఫేషియల్ రికగ్నిషన్ సాఫ్ట్‌వేర్ అప్లికేషన్‌ను ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. ఒడిషా, బీహార్ వంటి ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన ఇటుక బట్టి కార్మికుల పిల్లలు విద్యకు దూరం కాకూడదు అని వారి నివాస ప్రాంతంలోనే వర్క్ సైట్ పాఠశాలలను నడుపుతున్న విషయం గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో డీసీపీ ఉమెన్ సేఫ్టీ ఉషా విశ్వనాథ్, ఏసిపి వెంకటేశం, రంగారెడ్డి జిల్లా సంక్షేమ అధికారిణి పద్మజా రమణి, మేడ్చల్ జిల్లా సంక్షేమ అధికారి శ్రీ కృష్ణా రెడ్డి, రంగారెడ్డి జిల్లా సిడబ్ల్యుసి చైర్ పర్సన్ శ్రీ నరేందర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా సిడబ్ల్యుసి చైర్ పర్సన్ శ్రీ రాజా రెడ్డి, యాదాద్రి సిడబ్ల్యుసి చైర్ పర్సన్ శ్రీమతి జయశ్రీ, మేడ్చల్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రఘునాథ్ స్వామి, మేడ్చల్ & యాదాద్రి జిల్లాల డి.సి.పి.ఓ. లు ఇంతియాజ్, సైదులు, బాలరక్ష భవన్ అధికారులు, కార్మికశాఖ అధికారులు, విద్యాశాఖ అధికారులు, బచపన్ బచావో ఆందోళన్ ప్రతినిధి వెంకటేశ్వర్లు, చైల్డ్ లైన్ అధికారులు మరియు ఇతర రాచకొండ పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





# బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై కేసులు

**– కోవాలక్ష్మి, పాడి కౌశిక్ రెడ్డిపై ఎఫ్ఐఆర్**

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
కుమ్రంభీం ఆసిఫాబాద్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష పూరితంగా వ్యవహరిస్తోంది. ఇప్పటికే హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై క్రిమినల్ కేసు నమోదు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.. తాజాగా మరో ఎమ్మెల్యేపై కేసు నమోదు చేసింది. ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మీపై కేసు నమోదైంది. కుమ్రంభీం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విశ్వప్రసాద్ రావు, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కోవా లక్ష్మీ మధ్య ప్రోటోకాల్ రగడ తారాస్థాయికి చేరింది. ప్రోటోకాల్ వివాదం వ్యక్తిగత ఘర్షణలకు దారి తీసింది. దీంతో ఇరు పార్టీల కార్యకర్తలు ధర్నాలకు దిగారు. రాస్తారోకోలు చేపట్టారు. అయితే విశ్వప్రసాద్ రావు ఉద్దేశపూర్వకంగా ఎమ్మెల్యే కోవా లక్ష్మీపై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు 296(బీ), 351(2) సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. కరీంనగర్ జిల్లా పరిషత్ సమావేశంలో కలెక్టర్ సహా అధికారుల విధులకు ఆటంకం కలిగించిన అభియోగాలపై ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై కరీంనగర్ వన్ టౌన్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. బీఎన్ఎస్ యాక్ట్ సెక్షన్ 221, 126(2) కింద కేసులు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. జిల్లా పరిషత్ అధికారుల ఫిర్యాదుతో చర్యలు తీసుకున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

**కౌశిక్ రెడ్డి పై కేసు**

హుజురాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వార్తల్లో నిలిచారు. నిన్న(మంగళవారం) జడ్పీ సమావేశంలో ఎమ్మెల్యే వ్యవహరించిన తీరుపై జడ్పీ సీఈవో ఫిర్యాదు మేరకు పోలీసులు క్రిమినల్ కేసు నమోదు చేశారు. కలెక్టర్ పమేలా సత్పతి బయటికి వెళ్లే సమయంలో అడ్డుకునేందుకు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి బైఠాయించారు. జడ్పీ సీఈవో ఫిర్యాదు మేరకు.. భారత్ న్యాయ్ సంహిత యాక్ట్ ప్రకారం 221, 126 (2) సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు పోలీసులు. బీఎన్ఎస్ చట్టం అమల్లోకి వచ్చిన రెండవ రోజే కౌశిక్ రెడ్డిపై నమోదు అయంది. బీఎన్ఎస్ యాక్టు కింద కేసు నమోదైన మొట్టమొదటి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కావడం గమనార్హం.

**కేసుపై కేటీఆర్ ఆగ్రహం**

హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై కేసు నమోదు చేయటంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ అవినీతిపై పోరాటం చేస్తున్నందుకే కౌశిక్ రెడ్డిపై అక్రమ కేసు నమోదు చేసినట్లు మండిపడ్డారు. ఇలాంటి బెదిరింపులకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు భయపడేది లేదన్న కేటీఆర్ తేల్చిచెప్పారు



# టీకన్సల్ట్ సేవలను ప్రారంభించిన తెలంగాణ ఐటీ మంత్రి శ్రీధర్ బాబు

- ఇన్నోవేషన్ లకు అంతర్జాతీయ స్థాయి లక్ష్యం
- మన వ్యాపారాలకు ప్రపంచ విపణితో అనుసంధానం కోసం కీలక ముందడుగు
- టీకన్సల్ట్ ద్వారా తెలంగాణ సత్తా చాటాలి

**విశాలభారతి,హైదరాబాద్ :** అంతర్జాతీయ ఆవిష్కరణల విపణిలో తెలంగాణ ప్రతిభను చాటిచెప్పేందుకు టీ కన్సల్ట్ సేవలను తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆవిష్కరించారు. టీ కన్సల్ట్ ఛీఫ్ సందీప్ కుమార్ మఖ్తల అధ్యక్షతన టీహబ్ వేదికగా జరిగిన ఈ కార్యక్రమంలో టీహబ్ సీఈఓ మహంకాళి శ్రీనివాస్, సుప్రసిద్ధ సినీ నిర్మాత మరియు స్టార్టప్ ఇన్వెస్టర్ దిల్ రాజు కూడా పాల్గొన్నారు. ఈ చొరవ ద్వారా, తెలంగాణ స్టార్టప్‌లకు అంతర్జాతీయ స్థాయి సాధన లక్ష్యం నెరవేరడంతో పాటుగా ఆ మేరకు వారికి కావాల్సిన నిధులు, మద్దతు, నైపుణ్యాలు సొంతం అవుతాయి. టీ కన్సల్ట్ ఇనిషియేటివ్ ద్వారా తెలంగాణ కేంద్రంగా ఉన్న ఆవిష్కరణల ఎగుమతి, విశ్వవ్యాప్తంగా ఉన్న ఆవిష్కర్తలతో అనుసంధానానికి గొప్ప అవకాశం కలుగుతుంది. టీకన్సల్ట్ యొక్క ఇన్నోవేషన్ ప్లాట్ ఫాంను సమన్వయం చేసుకుంటూ తెలంగాణ యొక్క స్టార్టప్ వ్యవస్థను అంతర్జాతీయ స్థాయికి అనుసంధానం మరియు వ్యాపార అవకాశాలు అందిపుచ్చుకునేందుకు ఉపయోగపడుతుంది. ఒక ఆవిష్కరణ ఏర్పడటం నుంచి మొదలు దాని ఉత్పత్తి/ ఫలితం వరకు కావాలసిన వ్యూహాత్మక మరియు సూచన సంబంధిత సేవలు కలుగుతాయి. ఈ క్రమంలో స్థానిక ఆవిష్కరణలు అంతర్జాతీయ స్థాయిని అందుకునేందుకు మరియు ఆయా ప్రమాణాల దశకు చేరేందుకు సహకరిస్తుంది. టీ కన్సల్ట్ ఆవిష్కరించిన సందర్భంగా తెలంగాణ ఐటీ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, టీ కన్సల్ట్ ఛీఫ్ సందీప్ కుమార్ మఖ్తల మరియు బృందానికి శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ యొక్క ఇన్నోవేషన్ విపణిని సుపరిచితం చేయడం లక్ష్యంగా మరియు అంతర్జాతీయ అవకాశాలు సొంతం చేసుకోవడం ఉద్దేశంగా టీకన్సల్ట్ ఏర్పడటం శుభప్రదమని పేర్కొన్నారు. తెలంగాణ ఆవిష్కరణల అంతర్జాతీయ స్థాయిని చేరుకోవడమే కాకుండా, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మరింత అభివృద్ధి చెందేందుకు సైతం దోహదం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీ కన్సల్ట్ ఛీఫ్ సందీప్ కుమార్ మఖ్తల మాట్లాడుతూ, టీ కన్సల్ట్ వల్ల తెలంగాణ స్టార్టప్‌లు అంతర్జాతీయ రంగంలోని అవకాశాలు సొంతం చేసుకోగలవని ధీమా వ్యక్తం చేశారు. ఆయా వ్యాపార దిగ్గజాలతో నెట్ వర్క్ ఏర్పడటం, క్రియాశీల ఒప్పందాలు కుదుర్చుకునే అవకాశం దక్కుతుందని తెలిపారు. తెలంగాణలోని అన్ని భాగస్వామ్యపక్షాలు కలిసి కట్టుగా పనిచేసి ఆవిష్కరణల రంగంలో అంతర్జాతీయంగా తమ ముద్ర వేసుకునేలా కృషి చేసేందుకు ముందుకు సాగనున్నట్లు సందీప్ మఖ్తాల వివరించారు. ఈ కార్యక్రమంలో కిషోర్ పుల్లూరి, రాజీవ్ రావులపాటి, ఈశ్వర్ కోట, టీ హబ్ ఉపాధ్యక్షుడు తాలుక శ్రీనివాస్ తదితరుల పాల్గొన్నారు.



# రజకుల సామాజిక భద్రతకు ప్రత్యేక రక్షణ చట్టం కల్పించాలి

- **తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య**

**తొర్రూర్,విశాలభారతి:** రజకుల సామాజిక భద్రతకు ప్రత్యేక రక్షణ చట్టం కల్పించాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య అన్నారు.తొర్రూర్ పట్టణ కేంద్రంలో సంఘం జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య ఆధ్వర్యంలో తొర్రూరు టౌన్ నూతన కమిటీ ఏర్పాటు చేశారు. టౌన్ అధ్యక్షులుగా చింతల మధు, ఉపాధ్యక్షులుగా ఓరుగంటి ప్రవీణ్, కార్యదర్శిగా చింతల రాజు, కోశాధికారిగా చింతల సందీప్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు. అనంతరం జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య మాట్లాడుతూ, నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలుపుతూ, రజకులపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలు, దౌర్జన్యాలని, అరికట్టడానికి ప్రత్యేక రక్షణ చట్టాన్ని, రూపొందించాలని ప్రభుతానికి విజ్ఞప్తి చేశారు. లాండ్రీ వర్కర్స్ కు మోపైడ్ వాహనాలు ఇవ్వాలని ఉచిత విద్యుత్తుని 2 నుండి 4 ఎల్టి గా మార్చాలని ఈ సందర్భంగా అన్నారు. నూతనంగా ఎన్నికైన టౌన్ అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ మాపై నమ్మకంతో మమ్మల్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందున సంఘం అభివృద్ధియే ధ్యేయంగా, సంఘంలోని సమస్యలపై ఎల్లవేళలా పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు గొల్లపల్లి వెంకటేష్, లొంక శ్రీకాంత్, చింతల ఉపేందర్, కొండ్రాతి రామకృష్ణ, సట్ల చరణ్, చింతల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీఐ జితేందర్ రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలి



**తొర్రూరు, విశాలభారతి:** అశ్వరావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీను ఆత్మహత్యాయత్నానికి కారణమైన సిఐ జితేందర్ రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బరిగెల నారాయణ డిమాండ్ చేశారు. తొర్రూరు డివిజన్ కేంద్రంలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ ఎన్నో కష్టనష్టాలకోర్చి పోటీ పరీక్షలను ఎదుర్కొని ఎస్ఐగా ఉద్యోగం సాధించి నిలదొక్కుకుంటున్న దళితుల పట్ల అధికారుల నిర్లక్ష్య వైఖరి తగదన్నారు. దళిత అధికారులకు పోస్టింగులు ఇవ్వకుండా వేధింపులకు గురి చేస్తున్నారని తెలిపారు. సీఐ జితేందర్ రెడ్డి ఇతర సిబ్బంది వేధింపుల వల్లే అశ్వరావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ రెండు రోజుల క్రితం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడని తెలిపారు. ప్రస్తుతం హైదరాబాదులోని యశోద ఆసుపత్రిలో చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. దళిత పోలీస్ అధికారులపై ఉన్నతాధికారుల వివక్ష తగదని, వారికి స్వేచ్ఛగా విధులు నిర్వహించే అవకాశాలు కల్పించాల్సి ఉందన్నారు. ఎస్సై ఆత్మహత్యాయత్నానికి కారణమైన సీఐ ఇతర సిబ్బందిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులో నమోదు చేసి కఠినంగా శిక్షించాలని, ఈ ఘటనపై డీజీపీ స్పందించాలని కోరారు.



# విద్యాసంస్థల బంద్ విజయవంతం చేయండి

- **దేశ విద్యారంగాన్ని అబాసుపాలు చేస్తున్న మోదీ**
- **నీట్ స్కామ్ పై సమగ్ర విచారణ జరిపించాలి**

**అశ్వాపురం, విశాలభారతి:** ఈ నెల 04 న భారత్ బంద్ నిర్వహిస్తున్నట్లు ఈ బంద్ జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్, ఎన్ఎస్యుఐ, ఎంఎస్యు, అశ్వాపురం మండల కమిటీలు నిర్ణయించారు. దేశంలో మోదీ విద్యారంగాన్ని భ్రష్టు పట్టించారని ,పేపర్ లీకులు, స్కామ్లు ,పరీక్షలు రద్దు ద్వారా దేశ ప్రతిష్టను అంతర్జాతీయంగా పరువు తీశారని నీట్ పేపర్ లీకైందనే నిజాలను బీహార్ ఎర్పాటు చేసిన సిట్ తెల్చిందని ,లీకైనట్లు నిందితులు అంగీకరించిన తర్వాత కూడా కేంద్రం విచారణ చేయకుండా తప్పించుకునే ప్రయత్నం చేస్తోందని అన్నారు. కేవలం గ్రేస్ స్కోర్ కార్డు రద్దు చేసి వారికి పరీక్ష నిర్వహించి దీని నుంచి తప్పించుకునేందుకు ప్రయత్నం చేస్తుందని అన్నారు. నీట్ పరీక్ష తో పాటు నెట్ , నెట్ సిఐఎస్సిఆర్ పరీక్షలు రద్దుచేశారంటేనే విద్యా విధానం పట్ల చిత్తశుద్ధి అర్థం అవుతోంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి, ఈనపల్లి పవన్ సాయి,మండల అధ్యక్షుడు, హర్ష నాయక్,పినపాక నియోజకవర్గం కార్యదర్శి, అక్కినపల్లి నాగేంద్రబాబు, ఏంఎచ్ద్ రాష్ట్ర యువజన అధ్యక్షుడు, గొల్లపల్లి నరేష్ కుమార్, శశి, పాషా, తదితరులు పాల్గొన్నారు.




# చిన్న కారు రైతులకు రైతు భరోసా ఇవ్వాలి

**మణుగూరు, విశాలభారతి:** పదిఎకరాల లోపు రైతులకు మాత్రమే రైతు భరోసా ఇవ్వాలని మనగూరు మండలం కూనవరం ఎంపీటీసీ గుడిపూడి కోటేశ్వరరావు ప్రభుత్వానికి సూచించారు. బుధవారం మణుగూరు మండలం గుట్టమల్లారం లోని రైతు వేదిక లో జరిగిన రైతు భరోసా పథకం పై సలహాలు, సూచనలు సమావేశం మణుగూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు అధ్యక్షత ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గుడిపూడి. కోటేశ్వరరావు మాట్లాడుతూ గత కెసిఆర్ ప్రభుత్వం ఇటువంటి సమావేశాలు పెట్టకుండా, రైతు బంధు ఇవ్వడం వలన ప్రభుత్వ ఖజనా ఖాళీ అయ్యింది అని, ఈ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మంచి నిర్ణయం తీసుకొని సమావేశాలు పెట్టి రైతుల అభిప్రాయం తీసుకుంటున్నారని అన్నారు. పది ఎకరాలు లోపు రైతులకు మాత్రమే రైతు భరోసా ఇవ్వాలి. కొంత మంది రైతులుకు పట్టా భూమి తక్కువ ఉండి, గెట్టు నెంబర్, ఫోర్స్ లో ఉండి వ్యవసాయం చేసే భూమి మొత్తానికి రైతు భరోసా ఇవ్వాలనీ అన్నారు. రైతు భరోసా నుండి రియల్ ఎస్టేట్ చేస్తున్న భూమి ని వెంటనే తీసి వేసి రైతు లకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. కార్యక్రమంలో రైతులు సహకార సంఘం ఉద్యోగులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆధార్ సెంటర్లు ప్రారంభించాలి

- **మణుగూరు తహసీల్దార్ ను కోరిన కర్నె రవి**

**మణుగూరు, విశాలభారతి:** మండలంలో ఆధార్ కేంద్రాలు లేక ప్రజలు, విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మండలంలో ఆధార్ సెంటర్లో ఏర్పాటు చేయాలని సామాజిక కార్యకర్త కర్నె రవి అన్నారు. విద్యార్థులు సర్టిఫికెట్ల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పెన్షన్ దారులు, రైతులు, సామాన్య ప్రజానీకం మండలంలో ఉన్న ఒకే ఒక ఆధార్ సెంటర్ నాలుగు నెలల నుంచి మూసి వేసారు అన్నారు. ఆదార్ సెంటర్ లేక అశ్వాపురం , పినపాక మండలాలు చుట్టూ తిరగలేక సతమవుతున్నారని, ఈ విషయమై చొరవ చూపి తక్షణమే మీ సేవ కేంద్రాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన మణుగూరు తహసిల్దార్ రాఘవరెడ్డికి వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన తహసిల్దార్, విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

# గ్రామాలలో పాలన అస్తవ్యస్తం

- **ప్రత్యేక అధికారుల పాలనలో ప్రజలకు అవస్థలు**
- **కార్యదర్శుల తీరుతో కుంటుపడుతున్న వైనం**



**ఆర్మూర్ విశాల భారతి** స్పెషల్ ఆఫీసర్ల పర్యవేక్షణ లోపం గ్రామపంచాయతీ కార్యదర్శులు తీరు వలన గ్రామాలలో పారిశుద్ధ్య పనులు చేయకపోవడంతో గ్రామాలు అపరిశుభ్రంగా మారాయి. ఆర్మూర్ నియోజకవర్గంలోని నందిపేట్, డొంకేశ్వర్ మండలాలలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు సమాచారం. అడిగే వారు లేక గ్రామాలు అధ్వానంగా మారంతోపాటు పాలన గాడి తప్పిందని విమర్శలు వినిపిస్తున్నాయి.గ్రామ పంచాయితీల పాలకవర్గ పదవీ కాలం, ఎంపీటీసీల పదవీకాలం ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారులను స్పెషల్ ఆఫీసర్లుగా నియమించింది. పంచాయతీ కార్యదర్శులను సమన్వయం చేసుకుంటూ నిరంతరం గ్రామపంచాయతీలను సందర్శించాలని ఆదేశించింది. స్పెషల్ ఆఫీసర్ల పై ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపించడం వలన గ్రామ పంచాయతీలకు స్పెషలాఫీసర్లు చుట్టము చూపుగా వస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. దీని కారణంగా గ్రామాలలో పారిశుద్ధ్యం పడకేసింది. పంచాయతీ రాజ్ చట్టంలోని సెక్షన్ 46 ప్రకారం ప్రతి రెండు నెలలకు ఒకసారి గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సభలను నిర్వహించి గ్రామ ప్రజలను భాగస్వామ్యం చేస్తూ ఆయా గ్రామాలలో చేపట్టవలసిన పనులపై నిర్ణయం తీసుకోవడం, గతంలో చేసిన పనులపై చర్చిస్తుంటారు. గ్రామాల్లో వాటర్ ట్యాంకులను శుభ్రం చేయకుండా మిషన్ భగీరథ నీళ్లను నింపుతున్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల నాలుగు నెలలకు ఒకసారి జనాభా దామాష ప్రకారం విడుదలవుతున్నాయి.. కానీ ట్రాక్టర్, ఈఎంఐ, డీజిల్, కార్మికుల వేతనాలకే సరిపోవడం లేదని కొందరు కార్యదర్శులు వాపోతున్నారు. ఇకనైనా పంచాయతీ పాలనను గాడిలో పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

**తరుణ్ (జిల్లా పంచాయతీ అధికారి నిజామాబాద్):** పంచాయతీ కార్యదర్శులు సానిటేషన్ కచ్చితంగా పాటించాలి. అదేవిధంగా నిధుల కొరత వలన కొన్ని ఇబ్బందులను ఎదుర్కొంటున్నాం. గ్రామ పంచాయతీలలో నిధులు ఉండి పనులు ప్రారంభించకుండా అలసత్వం వహించవద్దు. విధుల పట్ల అశ్రద్ధ వహిస్తే చర్యలు తీసుకుంటాం అని అన్నారు.



# అమ్మ ఆదర్శ పాఠశాల పనులను వేగవంతం చేయండి

- **జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**సూర్యాపేట, విశాలభారతి:** అమ్మ ఆదర్శ పాఠశాలలో గుర్తించిన పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం పనుల పురోగతిపై విద్యాశాఖ, ఇంజనీర్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 23 మండలంలో గుర్తించిన 330 పాఠశాలలో నిర్దేశించిన సమయానికి మైనర్ పనులు పూర్తి చేయాలని అట్టి మరమత్తుల పనులకై రూ. 6 కోట్ల 13 లక్షలకు పైగా నిధులు కేటాయించామని తెలిపారు. పనుల పురోగతులపై వారం వారం నివేదికలు అందచేయాలని, పనులు పారదర్శకంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి.ఈ.ఓ అశోక్, వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# విద్యాసంస్థల బంద్ ను విజయవంతం చేయాలి

- **పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్**

**బయ్యారం, విశాలభారతి:** రాష్ట్రవ్యాప్తంగా రేపు ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జరిగే విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలని బయ్యారం మండల కేంద్రంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ మాట్లాడుతూ... కేంద్రంలో లక్షల రూపాయలకు నీట్ పరీక్ష పత్రాలు లీకేజి చేసి 24 లక్షల మంది జీవితాలతో ఎన్ టి ఏ ఏజెన్సీ చెలగాటం ఆడిందని దేశవ్యాప్త ఆందోళనలు జరిగిన దేశ ప్రధాని ఇప్పటి వరకు స్పందించలేదని బీజేపీ హయాంలో పేపర్ లీకేజీ వ్యవహారం ఏ స్థాయిలో జరిగిందో స్పష్టంగా కళ్ళకు కట్టినట్టుగా కనిపిస్తున్న పరిస్థితి ఇప్పటికైనా నీట్ పేపర్ లీకేజీ కి బాధ్యత వహిస్తూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (నీట్) చైర్మన్ ప్రదీప్ కుమార్ జోషి రాజీనామా చేయాలని అన్నారు మానిటరింగ్ చేయడంలో విఫలం చెందిన కేంద్ర ప్రభుత్వం ప్రజలకు విద్యార్థులకు సమాధానం చెప్పాలన్నారు నీట్ నిర్వహణంలో వివాదాలు నిత్యం జరుగుతున్న నేపథ్యంలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థులు కోరుతున్నట్లు నీట్ ఎగ్జాం రాష్ట్రాల పరిధిలో కి మార్చాలని కోచింగ్ సెంటర్లు పేరుతో కన్సల్టెన్సీల పేరుతో పేపర్ లికేజీలు చేస్తున్న నీట్ కోచింగ్ సెంటర్ల అమనుమతులు రద్దు చేసి పేపర్ లీకేజీ కి పాల్పడిన వారి పై క్రిమినల్ కేసులు నమోదు చేసి నిట్ రాసిన విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్బంగా జులై 4 న జరిగే దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్ కు ప్రైవేట్ యాజమాన్యాలు, విద్యార్థులు స్వచ్ఛందంగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అనిల్, మహేందర్, ప్రకాష్, మహేష్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.



# రుణమాఫీ వెంటనే అమలు చేయాలి

- **సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జి. నాగయ్య**

**సూర్యాపేట, విశాలభారతి:** పార్లమెంటు సమావేశాలలో ప్రతిపక్షాలు లేవనెత్తిన ప్రజా సమస్యలు మోడీ మాట్లాడకుండా ప్రతిపక్ష పార్టీలపై ఎదురు దాడి చేయడంలో అర్థం లేదని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జి. నాగయ్య అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన సిపిఎం జిల్లా కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ లో నీట్ పరీక్ష పేపర్ లీకేజ్, మణిపూర్ హింస, అగ్నిపత్, రైతాంగ సమస్యలపై ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే నిరంకుశ పద్ధతులలో మోడీ వ్యవహరించడం తగదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో లాభాలలో ఉన్న సింగరేణి బొగ్గు గనులను ప్రైవేటు పరం చేసేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని, దానికి కాంగ్రెస్ ప్రభుత్వం మద్దతు ఇవ్వడం సిగ్గుచేటు అన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన అన్ని రకాల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చి ఆరు నెలలు అవుతున్న ఇచ్చిన హామీలను అమలు చేసిన పాపాన కాంగ్రెస్ పార్టీ లేదన్నారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, పారేపల్లి శేఖర్ రావు,మట్టిపల్లి సైదులు, నగారపు పాండు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సేవే నా లక్ష్యం: ఇమ్మడి రాంరెడ్డి

**ఆలేరు, విశాలభారతి:** ప్రజలకు సేవ లక్ష్యంగా రానున్న రోజుల్లో ముందుకు నడుస్తానన్ని యాదగిరిగుట్ట పి.ఎ.సి.ఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి అన్నారు. బుధవారం యాదగిరిగుట్ట మండలం జంగంపల్లి గ్రామంలో తన స్వంత నిధులతో గ్రామంలో వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి తన సహకారం ఎప్పుడు ఉంటుదన్నారు. పేద ప్రజలుకు సేవ చేయడమే తన లక్ష్యమని తెలిపారు. అంతకు ముందు వాటర్ ప్లాంట్ దాతను మాజీ సర్పంచ్ గుండ్ల సరిత మల్లారెడ్డి మరియు గ్రామ ప్రజలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ధీరావత్ రమేష్, మేకల రాజు మాజీ ఉపసర్పంచ్ గుంటి శ్రీశైలం, సున్నం లక్ష్మయ్య, కౌడె మహేందర్, మాటూరి బాలయ్య, అందె శ్రీశైలం, తిరుమల భాస్కర్, ఆముదాల నర్సింహ్మా, కూరెళ్ల రామచారి, మాటూరి శేఖర్, పద్మారెడ్డి, బద్దం రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# లంబాడీల శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

- **నిరుద్యోగ భృతి, జాబ్ క్యాలెండర్ ను తక్షణమే విడుదల చేయాల**
- **ఎల్ హెచ్ పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్ డిమాండ్**

**మహబూబాబాద్ ,విశాలభారతి:** లంబాడి హక్కుల పోరాట సంఘం ఎల్ హెచ్పిఎస్ ఆధ్వర్యంలో జులై 13,14 తేదీలలో ఇల్లందు నియోజకవర్గ కేంద్రంలో జరిగే రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని బుధవారం హైదరాబాద్ లోని దిల్ సుఖ్ నగర్ ఆవరణంలో లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ (హై కోర్టు న్యాయవాది) మాలోత్ రవీందర్ నాయక్ అధ్యక్షతన ఏర్పాటైన ముఖ్య కార్యకర్తల సమావేశం అనంతరం ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్ పాల్గొని వారి చేతుల మీదుగా కరపత్రాల ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా భీమా నాయక్ మాట్లాడుతూ.. మా తండాలో మా రాజ్యం రావాలని ఎల్ హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో గత 25 సంవత్సరాల సుదీర్ఘ పోరాట ఫలితంగా తండాలను గ్రామపంచాయతీలుగా సాధించుకున్నామని, కానీ తండాల అభివృద్ధి ఏమాత్రం నోచుకోలేదని అవేదన వ్యక్తం చేశారు, తండాలో అభివృద్ధి చెందాలంటే ప్రతి తండాకు కోటి రూపాయలు నిధులు కేటాయించి, రెవెన్యూ గ్రామపంచాయతీలో గుర్తించాలని, దాంతోపాటు గోర్ బోలి భాషను రాజ్యాంగంలో చేర్చాలని, భీమా నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశంలో ఎస్సీ ఎస్టీ చట్టాలను పకడ్బందీ అమలు చేయాలని, గిరిజన దళితులపై జరుగుతున్న దాడులపై ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని డిమాండ్ చేశారు. దాంతోపాటు గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ తక్షణమే అమలు చేయాలని కోరారు. ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని, అదేవిధంగా రాష్ట్రంలో నిరుద్యోగుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా బాధ్యులు క్రాంతి నాయక్, కుమార్ నాయక్, బాలాజీ నాయక్, రాజతరుణ్ , సురేష్ నాయక్, వీరన్న నాయక్, మనోజ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**ఆలేరు, విశాలభారతి:** ధరణి దరఖాస్తులను పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జండగే రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం నాడు ఆలేరు తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ధరణి పెండింగ్ దరఖాస్తులను, ధరణి రిజిస్ట్రేషన్లను పరిశీలించారు. పెండింగ్ లో ఉన్న ఫైల్స్ ను వెంటనే పరిష్కారించి రైతులకు బాధితులకు వెంటనే ఫైల్స్ క్లియర్ చేయాలనీ అన్నారు వారితో పాటు తహసీల్దార్ పి. శ్రీనివాసరెడ్డి, రెవిన్యూ సిబ్బంది ఉన్నారు



వెంకట నరసయ్య

# ఆశయాల సాధనకై పోరాడుదాం

**నూతనకల్, విశాలభారతి:** తెలంగాణ సాయుధ రైతంగా పోరాట యోధులు, రైతుకూలీ సంఘ వ్యవస్థాపక సభ్యులు, సిపిఐ (ఎం_ఎల్) న్యూడెమోక్రసీ సీనియర్ నాయకులు కామ్రేడ్ అలుగుబెల్లి వెంకట నరసయ్య 3 వ వర్ధంతి సందర్భంగా నూతనకల్ మండల కేంద్రంలో కామ్రేడ్ గునుగంటి సత్యనారాయణ విజ్ఞాన కేంద్రం నందు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య , ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కును కుంట్ల సైదులు పాల్గొని మాట్లాడుతూ అలుగుబెల్లి హైదరాబాద్ సంస్థానంలో నైజాం నిరంకుషత్వ పాలనకు,దొరల భూస్వాముల వెట్టి చాకిరి, శిస్తులకు వ్యతిరేకంగా దున్నేవాడికి భూమి లక్ష్యంగా జరిగినటువంటి పోరాటంలో సూర్యాపేట ప్రాంతంలో నాయకత్వం వహించి పేద ప్రజలకు భూములు పంచిపెట్టిన చరిత్ర అలుగుబెల్లికి ఉన్నదని కొనియాడారు. రజాకార్, యూనియన్ సైన్యాల, స్థానిక పెత్తందారుల, గుండాల దాడులన్నిటిని ఈ ప్రాంతంలో ఎదుర్కొని పోరాట యోధుడిగా నిలిచాడని అన్నారు. కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి దేశోజు మధు,బత్తుల సురేష్,బత్తుల సుధాకర్,పచ్చిపాల లింగయ్య, పి వై ఎల్ మండల నాయకులు ఉప్పుల మని కుమర్,యలమకంటి గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## వేలం హక్కులు దక్కించుకున్న భువనగిరి వాసి

**చిట్యాల, విశాలభారతి:** చిట్యాల మండలం వెలిమినేడు గ్రామ పరిధిలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం ఆవరణలో 2024 25 సం.కి గాను కొబ్బరికాయలు పూజా సామాగ్రి లడ్డు పులిహోర ప్రసాదములు అమ్ముకొను హక్కు మరియు కొబ్బరి చిప్పలు సేకరించుకొని హక్కులకై బహిరంగ వేలాన్ని జిల్లా సహాయ కమిషనర్ మహేంద్ర కుమార్,నల్లగొండ పరిశీలకురాలు ఎం.వెంకటలక్ష్మి ల సమక్షంలో నిర్వహించారు. ఈ వేలంలో ఐదుగురు డిపాజిట్ దారులు పాల్గొనగా అందులో హెచ్చుపాటాదారుడు బచ్చు బాల ప్రభు వేలం పాటను 7 లక్షల 11వేలకి దక్కించుకున్నాడు. ఈ సందర్భంగా ఆలయ అధికారి అంబటి నాగిరెడ్డి మాట్లాడుతూ ఈ బహిరంగ వేలాన్ని గతంలో నాలుగు సార్లు నిర్వహించామని ఇంతకన్నా ఎక్కువ పాట రానందున ఎక్కువ వేలం పాట పాడిన భువనగిరి కి చెందిన బచ్చు బాలప్రభు కి పాట ఖరారు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిపి కార్యాలయ అధికారి పుట్టా రాధా, గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



## ఎంపిపి దంపతులకు సన్మానించిన సీఐటీయూ నాయకులు

**దేవరుప్పుల, విశాలభారతి:** కామారెడ్డి గూడెం గ్రామంలోని అక్షర గార్డెన్స్ లో దేవరుప్పుల మండలంలోని జెడ్పీటీసీ, ఎంపిపి, ఎంపీటీసీల ఐదు సంవత్సరాల పదవీ కాలం పూర్తి అవుతున్న సందర్భంగా ఎంపిడివో లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఆత్మీయ వీడుకోలు సమావేశాన్ని నిర్వహించారు. అందులో భాగంగానే మండలంలోని ఎంపిపిగా ఐదు సంవత్సరాలు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి వారికి సేవలందించిన మండల ఎంపిపి బస్వ సావిత్రి మల్లేశం దంపతులను మండల సీఐటీయూ అధ్యక్షుడు బస్వ రాంచందర్,జిల్లా అధ్యక్షుడు బత్తిని వెంకన్న,కోశాధికారి వెంకట్ రెడ్డి,సభ్యుడు ఐలయ్య ఘనంగా శాలువాతో సన్మానించారు.



## రైతుల అభిప్రాయాలు ప్రభుత్వం దృష్టికి

- జిల్లా సహకార అధికారి ఎస్ పద్మ

**కోదాడ, విశాలభారతి:** రైతు భరోసా పథకం పట్ల రైతుల అభిప్రాయాలు తెలుసుకునేందుకు ప్రత్యేక సర్వసభ్య సమావేశాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా సహకార అధికారి ఎస్ పద్మ తెలిపారు. బుధవారం కోదాడ పట్టణంలోని స్థానిక పిఏసిఎస్ కార్యాలయంలో చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి రైతులతో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా 47 సహకార సంఘాల్లో గత నెల 29 నుండి నేటి వరకు రైతులతో సమావేశాలు నిర్వహించామని ఈ సమావేశాల్లో రైతులు రైతు భరోసా నిధులు 5 ఎకరాలకే పరిమితం చేయాలని, మరికొందరు 10 ఎకరాలకు వరకు ఇవ్వాలని, చిన్న ఉద్యోగస్తులకు వర్తింపజేయాలని, కొండలు, గుట్టలు, రియల్ ఎస్టేట్ భూములు, సాగుకు పనికి రాని భూములకు వర్తింప చేయకూడదని ఇలా భిన్న రకాలైన అభిప్రాయాలను తెలియపరచారని వాటన్నింటినీ నివేదికలు తయారుచేసి ప్రభుత్వానికి పంపిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ రిజిస్టర్ ఇందిరా, వైస్ చైర్మన్ బుడిగం నరేష్, సీఈఓ మంద వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు వెంకటేశ్వర్లు, ప్రభాకర్ రావు, గుజ్జ బాబు,పార్వతి, శెట్టి శ్రీనివాసరావు, చంద్రమౌళి, కమతం వెంకటయ్య, పుల్లయ్య కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## జులై 4న విద్యాసంస్థలు బంద్

**కోదాడ, విశాలభారతి:** జులై 4న దేశవ్యాప్తంగా జరిగే కేజీ టు పీజీ వరకు విద్యాసంస్థల బంద్ ను విజయవంతం చేయాలని విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో త్రివేణి డిగ్రీ కాలేజీలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి యువజన సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడుతూ నీట్ పరీక్ష పత్రాల లీకేజి మూలంగా 24 లక్షల మంది విద్యార్థులు భవిష్యత్తు అగమ్య గోచరంగా మారిందని నీట్ పరీక్ష పత్రాలు లీకేజీ దోషులను నేటి వరకు శిక్షించకుండా కాలయాపన చేస్తూ విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న అటువంటి కేంద్ర ప్రభుత్వం వెంటనే విద్యార్థులకు క్షమాపణ చెప్పి నీట్ పరీక్షలను రద్దు చేసి తిరిగి నిర్వహించాలని డిమాండ్ చేస్తూ జులై 4న దేశవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ కు పిలుపునివ్వడం జరిగింది. నీట్ పేపర్ లీకేజీ కి బాధ్యత వహిస్తూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ చైర్మన్ ప్రదీప్ కుమార్ జోషి, కేంద్ర విద్యా శాఖ మంత్రి దేవేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా కోశాధికారి కామల ఉదయ్, డివిజన్ కార్యదర్శి వేణు తదితరులు పాల్గొన్నారు.

## పవర్ లిఫ్టింగ్ పోటీలను విజయవంతం చేయాలి

- క్రీడాకారులకు పిలుపునిచ్చిన భద్రాద్రి పవర్ లిఫ్టింగ్ జిల్లా అసోసియేషన్

**భద్రాచలం, విశాలభారతి:** భద్రాద్రి పవర్ లిఫ్టింగ్ జిల్లా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జివి రామిరెడ్డి జులై నెలలో 6 7 తేదీలలో ఖమ్మంలో జరిగే రాష్ట్రస్థాయి సీనియర్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో పాల్గొని ఈ పోటీలను విజయవంతం చేయాలని భద్రాద్రి జిల్లా పవర్ లిఫ్టింగ్ క్రీడాకారులకు, జిల్లా ప్రధాన కార్యదర్శి జీవీ రామిరెడ్డి తెలిపారు. ఈ క్రీడా పోటీలలో పాల్గొనే క్రీడాకారులు తప్పనిసరిగా వారి యొక్క ఆధార్ కార్డును తీసుకొని రావలెను. ఈ పోటీలో పాల్గొనే క్రీడాకారులకు వసతి సదుపాయ నిమిత్తం 5వ తేదీ సాయంత్రం నుంచి ఖమ్మంలో ఏర్పాటు చేయబడింది. అంతేకాకుండా ఈ పోటీలో పాల్గొనే క్రీడాకారులకు ఉచిత భోజన సదుపాయం కలదు. మరిన్ని



వివరములకు జిల్లా ప్రధాన కార్యదర్శి జివి రామిరెడ్డి 9966588688 నంబర్ను సంప్రదించగలరు.

# అందరి సహకారంతోనే అభివృద్ధి

- ఎంపిపి కోట్ల ప్రశాంతి మహేందర్రెడ్డి



**షాబాద్ విశాల భారతి** ఐదేళ్ల అందరి సహాయ సహకారాలతోనే పార్టీలకతీతంగా మండల అభివృద్ధికి కృషి చేశానని షాబాద్ ఎంపీపీ కోట్ల ప్రశాంతి మహేందర్రెడ్డి పేర్కొన్నారు. బుధవారం షాబాద్ మండల పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం ముగిసిన అనంతరం వారు వీడ్కోలు సమావేశం ఘనంగా జరుపుకున్నారు. ఎంపీటీసీలు, ఎంపీపీల పదవీ కాలం ఇవాల్టితో ముగుస్తుండడంతో ఈ సందర్భంగా ఎంపీపీ కోట్ల ప్రశాంతి మహేందర్రెడ్డి దంపతులు.. ఎంపీటీసీలను ఘనంగా సన్మానించారు.

**ప్రజ సమస్యలపై చర్చ:**

ముందుగా నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో మండలంలో పలు అభివృద్ధి పనులు.. చేయాల్సిన పనులపై ఆయా శాఖల వారీగా చర్చించారు. పలు గ్రామాల్లో అభివృద్ధి పనులు పెండింగ్లో ఉన్నాయని, వాటిని విడుదల చేయాలని సభ్యులు వారి దృష్టికి తీసుకొచ్చారు. ప్రస్తుతం విద్యుత్ సమస్యలతో గ్రామాల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తర్వగా పరిష్కరించాలని పలువురు సభ్యులు విన్నవించారు. విద్యుత్ ఎఈ నరేందర్ నాయక్ మాట్లాడుతూ పలు విద్యుత్ లైన్ల మరమ్మతులు ఉండడంతో ఎన్నికల సమయంలో చేయలేక పోయామని ఇప్పుడు ఆ పనులు చేపట్టడంతో విద్యుత్ ఇబ్బందులు కుదుట పడ్డాయని చెప్పారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను గుర్తించి ముందస్తుగా సమాచారం అందించి మరమ్మతులు చేపడుతున్నట్లు తెలిపారు. వ్యవసాశాఖ ద్వారా రైతులకు అందిస్తున్న రాయితీలు, రైతు భరోసా, రైతు బీమా రైతులందరికీ అందించేలా చూడాలని పలువురు సభ్యులు కోరారు. ఎంపీపీ కోట్ల ప్రకాంతి మహేందర్రెడ్డి దంపతులు ఎంపీటీసీలందరికి మెమోంటోలతను అందించి శాలువాలు.. పూలమాలతో సన్మానించారు. పలువురు ఎంపీటీసీలు ఎంపీపీ దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ చల్లా శేఖర్రెడ్డి, ఎంపీడీఓ, ఆఫర్ల, ఎంఈ శంకర్రాథోడ్, వైస్ ఎంపీపీ జడ్డల లక్ష్మి రాజేందర్ గౌడ్, తదితరులున్నారు.

## ప్రభుత్వ పాఠశాల అమ్మాయికి బాసరలో ప్రధమ స్థానం



**దేవరుప్పుల, విశాలభారతి:** మండలం సింగరాజు పల్లి గ్రామానికి చెందిన బెల్దే పద్మ అనిల్ దంపతుల కుమార్తె జెడ్పిఎస్ఎస్ సింగరాజుపల్లి పాఠశాలలో 202324 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకొని బాసరలోని, ఐఐటి లో సీటు ముదటి విడత (మొదట లిస్ట్) లో స్థానం సాధించి నందుకు సంతోషించుచున్నాము. అంతేకాకుండా తాను ఇదివరకే డిఆర్డిఓ నిర్వహించిన పరీక్ష లో కూడా విజయం సాధించి ఎస్సార్ కాలేజ్ (సుమతి రెడ్డి కాలేజిలో) ఎంపీసీ గ్రూపు లో ఫ్రీ సీటును కూడా పొందడం జరిగింది అన్నారు. అలాగే కొడకండ్ల లోని మోడల్ స్కూల్ కం కాలేజీలో ఎంపీసీ గ్రూపు లో సీటు సాదించడం గమనార్హం. ఈ సందర్భంగా విద్యార్థికి పాఠశాల తరుపున పాఠశాల ఉపాధ్యాయులు అందరూ అభినందనలు తెలుపుకుంటున్నాము అన్నారు.




## డిఇఓ కార్యాలయం ముందు ఉపాధ్యాయ సంఘాల నిరసన

- గుండ్రాంపల్లి ఉపాధ్యాయుని పై చర్యలకు డిమాండ్

**నల్లగొండ, విశాలభారతి:** గుండ్రాంపల్లి గ్రామా జెడ్పీ హైస్కూల్ కి పాస్ సర్టిఫికెట్ నీ అక్రమంగా వినియోగించి బదిలీపై వచ్చిన స్కూల్ అసిస్టెంట్ వెంకట్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని బదిలీని రద్దు చేయాలని కోరుతూ తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ సంఘాలు (టీఎస్ యూటీఎఫ్) జిల్లా విద్యాధికారి కార్యాలయం ముందు నిరసన తెలిపారు.ఈ సందర్భంగా టీఎస్ యూటీఎఫ్ చిట్యాల మండల ప్రధాన కార్యదర్శి ఏషమల్ల నాగయ్య, ఉపాధ్యక్షులు దాసరి శ్రీరాములు, కార్యవర్గ సభ్యులు మస్రం శ్రీనివాసులు మాట్లాడుతూ స్పౌస్ సర్టిఫికెట్ ను అక్రమంగా వినియోగించి బదిలీపై రావడం వల్ల ఎంతోమంది ఉపాధ్యాయులు నష్టపోయారని, సదరు ఉపాధ్యాయుని పై చర్యలు తీసుకోవాలని గతంలో డీఈఓ కి ఫిర్యాదు చేసిన ఇంత వరకు సమాధానం లేదని అందుకే ఈరోజు కార్యాలయం ముందు నిరసన తెలుపుతున్నామని ఇప్పటికైన చర్యలు తీసుకొని బదిలీని రద్దు చేయాలని లేకుంటే ఎడ్యుకేషనల్ డైరెక్టరేట్ కి పిర్యాదు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు ఎం.రాజశేఖర్ రెడ్డి యడ్ల సైదులు, పెరుమాళ్ళ వెంకటేశం, పి.వెంకులు, ఖుర్షీద్ మియా, నరసింహ బత్తిని భాస్కర్ గౌడ్, కొన్నె శంకర్ గౌడ్, లక్ష్మీనారాయణ మరియు బీసీ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి, జిల్లా బాధ్యులు దుడుకు లక్ష్మీనారాయణ, బిసి యువజన సంఘం నాయకులు గంజి రాజేందర్ వివిధ ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.



## కొమురయ్య 78వ వర్ధంతి సభను జయప్రదం చేయండి

- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ఊడుగుల లింగన్న
- దంతాలపల్లి సబ్ డివిజన్ కార్యదర్శి చిర్ర యాకన్న

**దంతాలపల్లి,విశాలభారతి:** దంతాలపల్లి మండల కేంద్రంలో దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి సభ పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా లింగన్న, యాకన్న సంయుక్తంగా మాట్లాడుతూ 4వ తారీఖున ఖమ్మంలోని భక్త రామదాసు కళా క్షేత్రంలో జరిగే ఈ సభను జయప్రదం చేయాలని కోరారు.నిజాం రాచరిక భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా ఆనాడే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నిర్వచించి భూస్వాముల చేతుల్లోంచి భూములను విడిపించి పేద ప్రజలకు పంచి పెట్టడంలో ప్రధాన పాత్ర పోషించిన తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు కామ్రేడ్ దొడ్డి కొమురయ్య భూస్వాములు అంతరించి పోయిన కూడా నేటికీ భూమి కొద్ది మంది చేతుల్లోనే కేంద్రీకృతం అయి ఉందని పేదవాడు పెదవాడిగానే ఉండిపోతున్నడు. స్వతంత్రం వచ్చి 7 దశాబ్దాలు గడిచినా కూడా నేటికీ భూ సమస్యను పరిష్కరించిన ప్రభుత్వాలు లేవన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యూ తొర్రూరు డివిజన్ కార్యదర్శి గోడిశాల మనోజ్, వంశీ నాయకులు బానోత్ సర్వవ్, దేవా, ఒర్రె వెంకన్న, సూతారపు కృష్ణ, మల్లయ్య, శ్రీను, రాములు తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థి మృతి పట్ల సమగ్ర విచారణ జరపాలి

**సూర్యాపేట, విశాలభారతి:** ఆత్మకూరు మండలం ఎస్సీ హాస్టల్ ఏడవ తరగతి విద్యార్థి శ్యామ్ మృతి పట్ల సమగ్ర విచారణ జరపాలని ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ డిమాండ్ చేశారు. బుధవారం ఏరియా హాస్పిటల్ లో విద్యార్థి బంధువులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి మృతి పట్ల అనేక అనుమానాలు ఉన్నాయన్నారు. చనిపోయిన విద్యార్థి డెడ్ బాడీని పేరెంట్స్ కి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా హాస్పిటల్ కి తరలించడం ఏంటని ప్రశ్నించారు. వార్డెన్ స్థానికంగా ఉండకపోవడం, వాచ్మెన్ కేర్ టేకర్ లేకపోవడం తో విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. విద్యార్థి మృతి కారణమైన వార్డెన్ ని సస్పెండ్ చేసి విద్యార్థి కుటుంబానికి 50 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలన్నారు . హాస్టల్స్ పై జిల్లా అధికారుల పర్యవేక్షణ కొరవడిందన్నారు. అధికారులు రెగ్యులర్గా హాస్టల్స్ ని విజిట్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి భానోత్ వినోద్ కుమార్ జిల్లా నాయకులు తాళ్ల వినయ్, యాతా కుల ప్రవీణ్, వేణు వెంకట్ అరుణ్ శివ వంశీ తధి తరులు పాల్గొన్నారు.



## పేదల గుడిసెలకు పట్టాలివ్వాలి

- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి

**కురవి, విశాలభారతి:** పేదలు నిర్మించుకున్న గుడిసెలను క్రమంబద్ధికరించి ప్రభుత్వం వెంటనే పట్టాలివ్వాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. కురవి శివారులోని గుడేస వాసుల సమావేశం లో నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గత బారాస ప్రభుత్వం పేదలకు రేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలు, ఇండ్లు ఇవ్వకుండా ఉండటం మూలంగాప్రజలు తగిన బుద్ది చెప్పారని అన్నారు. సిపిఐ ఆధ్వర్యంలో సంవత్సరక్రితం పేదలు తిర్లపురం రెవిన్యూ శివారు అసైన్మెంట్ భూమిలో వేసుకున్న ఇండ్లను కాంగ్రెస్ ప్రభుత్వం క్రమబద్ధీకరించి పట్టాలిచ్చి, ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేయాలని కోరారు. ఎన్నికల కోడ్ ముగిసినందున కళ్యాణ లక్ష్మి, రేషన్ కార్డ్స్, ఇందిరమ్మ ఇండ్లు ఇతర కాంగ్రెస్ హామీలైన సంక్షేమ పథకాలు అమలు చేయాలి కోరారు. ఈ సమావేశం లో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, పోగుల శ్రీనివాస్ గౌడ్, కన్నె వెంకన్న, బూర్గుల కృష్ణ, కూరాల వీరన్న, మధు, మల్లమ్మ, జానకి, కళమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా భారతీయ క్రైస్తవ దినోత్సవం

- బిషప్ దుర్గం ప్రభాకర్
- సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు

**సూర్యాపేట, విశాలభారతి:** పట్టణ కేంద్రం ఎల్షడ్డాయి ( ఐపిసి ) చర్చ్ తాళ్లగడ్డ వద్ద సూర్యాపేట పట్టణ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు రెవ. ఇంజమూరి గాబ్రియేల్, ప్రధాన కార్యదర్శి రెవ. లాకు నాయక్ దారావత్,ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా భారతీయ క్రైస్తవ దినోత్సవం వేడుకను నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ కేక్ కట్ చేసి స్విట్స్ పంచిపెట్టినారు. ఈ సందర్భంగా భారత దేశప్రజలందరికి భారతీయ క్రైస్తవ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.యేశు భక్తి దివస్ అనేది క్రీ"శకం.52 లో అపొస్తలలు సెయింట్ థామస్ ద్వారా భారతదేశానికి యేసు క్రీస్తూ సందేశాన్ని తీసుకురాబడినదని, జులై 3 న జరుపుకునే వార్షిక దినోత్సవం ఈ సంస్మరణ దినం దాదాపు 2,000సంవత్సరాల సుసంపన్నమైన క్రైస్తవ చరిత్ర మరియు భారతదేశ సంస్కృతికి, సమాజానికి మరియు దేశ నిర్మాణానికి క్రైస్తవ విశ్వాసం అందించిన సహకారాన్ని గుర్తు చేస్తుందనీ తెలిపారు. యేసు యొక్క మిగిలిన పదకొండు మంది అపొస్తులులలో ప్రతి ఒక్కరు క్రీస్తు ఆరోహణ తర్వాత తెలిసిన ప్రపంచంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లి యేసు క్రీస్తూ (జీసస్) గురించి యూదు ప్రవాసులకు చెప్పడానికి ఎంచుకున్నారని, చారిత్రక రికార్డులు సూచిస్తున్నాయనీ అన్నారు. కార్యక్రమంలో గౌరవ సలహాదారులు బ్రదర్ జాటోత్ డేవిడ్ రాజు,రెవ. బొక్క ఏలీయా రాజు,పాస్టర్ రాజా బాబు,పాస్టర్ పాల్వాయి కోర్నెలి,సూర్యాపేట నియోజకవర్గ అధ్యక్షులు, రెవ. డా.జలగం జేమ్స్, నియోజకవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ బ్రదర్ బొజ్జ ప్రశాంత్ కుమార్, పెన్ పహాడ్ మండలం అధ్యక్షులు రెవ. డా. డి. జాన్ ప్రకాష్,చివ్వేంల అధ్యక్షులు రెవ. గుగులోత్ బాలాజీ నాయక్ చివ్వేంల మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.




## బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకై పటిష్ట చర్యలు

- సీపీ తరుణ్ జోషి ఐపీఎస్
- బాల్యాన్ని చిదిమేసే కార్మిక వ్యవస్థ వద్దు
- ఆపరేషన్ ముస్కాన్ పదో సమన్వయ సమావేశంలో సిపి తరుణ్ జోషి

**భువనగిరి, విశాలభారతి:** సంతోషంగా చదువుకుంటూ ఆటపాటలతో సాగాల్సిన పిల్లల బాల్యాన్ని చిదిమేస్తున్న బాలకార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి ఐపీఎస్ పిలుపునిచ్చారు. నెరెడ్మెట్ లోని రాచకొండ కమిషనరేట్ కార్యాలయంలో ఆపరేషన్ ముస్కాన్ పదో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తప్పిపోయిన పిల్లలను గుర్తించడం మరియు భిక్షాటన, బాలకార్మికులు, మానవ అక్రమ రవాణా, వెట్టిచాకిరీ మొదలైనవాటిలో నిమగ్నమైన వారిని రక్షించే లక్ష్యంతో చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్10 పనితీరుపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా సిపి తరుణ్ జోషి మాట్లాడుతూ సమాజంలో బాలకార్మిక వ్యవస్థ ఒక వ్యాధిలాగా మారిందని, అది ఎంతో మంది అమాయక పిల్లల బాల్యాన్ని నాశనం చేస్తోందని పేర్కొన్నారు. ప్రధానంగా తల్లిదండ్రుల పేదరికం వల్ల పిల్లలు వెట్టిచాకిరీ కోరల్లో చిక్కుకుని తమ బంగారు భవిష్యత్తును కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డీసీపీ ఉమెన్ సేఫ్టీ ఉషా విశ్వనాథ్, ఏసిపి వెంకటేశం, రంగారెడ్డి జిల్లా సంక్షేమ అధికారిణి పద్మజా రమణి, మేడ్చల్ జిల్లా సంక్షేమ అధికారి కృష్ణా రెడ్డి, రంగారెడ్డి జిల్లా సిడబ్ల్యుసి చైర్ పర్సన్ శ్రీ నరేందర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా సిడబ్ల్యుసి చైర్ పర్సన్ శ్రీ రాజా రెడ్డి, యాదాద్రి సిడబ్ల్యుసి చైర్ పర్సన్ శ్రీమతి జయశ్రీ, మేడ్చల్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రఘునాథ్ స్వామి, రాచకొండ పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు



# దేశవ్యాప్త విద్యాసంస్థల బందును జయప్రదం చేయండి

**భద్రాచలం, విశాలభారతి:** విద్యారంగ సమస్యల పరిష్కారానికై జరిగే జూలై 4వ తేదీన దేశవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయాలని , ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు యస్ .భూపేందర్, పిడిఎస్యు డివిజన్ కార్యదర్శి శివప్రసాద్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీహెచ్డీ అడ్మిషన్ల కోసం ఇటీవల ఆమోదించిన తప్పనిసరి నెట్ స్కోర్ విధానాన్ని వెనక్కి తీసుకోవాలని ,ఇటీవల ఎన్ టి ఏ విడుదల చేసిన నెట్, నీట్ ఫలితాలపై అవకతవకలు జరిగాయని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (NTA)ను తక్షణమే రద్దు చేయాలని, నీటు, నెట్ అవకతవకలపై సుప్రీంకోర్టు జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని నీటి పరీక్ష తిరిగి నిర్వహించాలని మెడికల్ సీట్ల భర్తీ ప్రవేశాలు రాష్ట్రాలకు వదిలేయాలని నీటి పరీక్ష అవకతవకలకు కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని ప్రధానమంత్రి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విద్యాసంస్థల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని పెండింగ్లో ఉన్న 7000 కోట్ల రూపాయల స్కాలర్షిప్స్ ,ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని వారు కోరారు, రేపు జరిగే దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్ కు ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలు సంపూర్ణ సహకారం అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రవీంద్ర, పవన్,జగదీష్, రమేష్, నరసింహారావు, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.





# స్టాండ్లీ మహిళ ఇంజనీరింగ్ కళాశాలలో వర్క్ షాప్..

- అలరించిన నమూనాలు
- ప్రాజెక్టులతో ఆకట్టున్న విద్యార్థులు

**సికింద్రాబాద్, విశాలభారతి ;**స్టాండ్లీ మహిళా ఇంజనీరింగ్ కళాశాల లో వర్క్ షాప్ ఎక్స్పో2024 ను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ ఎం. కుమార్ (డీన్ ఉస్మానియా యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ) ప్రొఫెసర్ డి కరుణాసాగర్ (డీన్ కాలేజ్ ఆఫ్ సైన్స్ ఉస్మానియా యూనివర్సిటీ) హాజరయ్యారు. ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం విద్యార్థులు వివిధ రకాలైన ప్రాజెక్టులను ప్రదర్శించారు. విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలలో రోబోటిక్ టెక్నాలజీ, సెక్యూరిటీ డిటెక్టర్స్, రీఛార్జిబుల్ మిషన్స్, స్మార్ట్ డస్ట్ బీన్స్, సైబర్ సెక్యూరిటీ మొదలగు నమూనాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ ఎం . కుమార్ మాట్లాడుతూ. విద్యార్థులు శాస్త్ర సాంకేతిక నైపుణ్యాలను సాధించాలని, అనేక రకాలైన వస్తు సేవలను ఉత్పత్తి చేయాలని అన్నారు. ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్స్ తదితర రంగాలు ఎంతో ప్రాధాన్యతను కలిగి ఉన్నాయని తెలియజేశారు. విద్యార్థులు ఆసక్తి కలిగి అనేక రకాలైన సైన్స్ పుస్తకాలను చదవాలని మరియు రీసెర్చ్ ఆర్టికల్స్ను అధ్యయనం చేయాలని కోరారు. విద్యార్థులు తాము నేర్చుకున్న జ్ఞానం సమాజానికి ఉపయోగపడాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ వర్క్ షాప్ ఎక్స్పో కు డాక్టర్ కే రాజేష్(మెకానికల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్) కన్వీనర్ గా వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ కే. కృష్ణారావు , మేనేజ్మెంట్ మెంబర్స్ ప్రదీప్ రెడ్డి , రాకేష్ రెడ్డి , కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ ఏ వినయ్ బాబు , ప్రిన్సిపాల్ డాక్టర్ సత్యప్రసాద్ లంక , డైరెక్టర్స్ డాక్టర్ వి అనురాధ, డాక్టర్ ఏ కనకదుర్గ, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ఏ రమేష్ పాల్గొన్నారు. విద్యార్థులు అధ్యాపకులు, విద్యార్థులు నమూనాలను పరిశీలించారు. విద్యార్థులు పరిశోధన ఆలోచన తో చేసిన ప్రాజెక్టులు అబ్బుర పరిచాయి..



# ప్రతి గురువారం వార్డుల్లో ప్రజావాణి

- సమస్యల పరిష్కారానికై ప్రజావాణి

**చిట్యాల, విశాలభారతి:** మున్సిపాలిటి పరిధిలో ఉన్న ప్రతి వార్డులో ప్రతి గురువారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి కమిషనర్ వీరేందర్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వార్డు ల వారిగా ప్రతి గురువారం రోజు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు వార్డు లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ప్రజావాణిలో ప్రతి వార్డులో వార్డుకు సంబంధించినటువంటి వివిధ శాఖల అధికారులు పాల్గొని ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులను స్వీకరించి సమస్యల పరిష్కారం కృషి చేస్తారని తెలిపారు. ఆయా వార్డుల ప్రజలు సమస్యలుంటే దరఖాస్తు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, కౌన్సిలర్లు కోనేటి కృష్ణ, బెల్లి సత్తయ్య, రెముడాల లింగస్వామి, కో ఆప్షన్ సభ్యులు జమీరుద్దీన్, వార్డు ఆఫీసర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల బంద్ ను విజయవంతం చేయాలి

- ఏ.ఐ.ఎస్.బి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హకీమ్ నవీద్ పిలుపు



**సికింద్రాబాద్, విశాల భారతి**: నీట్ పరీక్ష నిర్వహణలో జరిగిన అవకతవకలపై జ్యుడీషియల్ విచారణ జరిపించాలని , నీట్ పరీక్ష రాసిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం న్యాయం చేయాలని, పెండింగ్లో ఉన్నటువంటి 7100 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ ని విడుదల చేయాలని, రాష్ట్రంలో ప్రభుత్వ యూనివర్సిటీలలో ఖాళీ ఉన్నటువంటి వీ.సీ ల పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని , ప్రభుత్వ పాఠశాలలో , కళాశాలలో ఖాళీగా ఉన్నటువంటి పోస్టులను భర్తీ చేయాలని తదితర డిమాండ్లతో రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ కు పిలుపునిచ్చమని ఏ.ఐ.ఎస్.బి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హకీమ్ నవీద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రాష్ట్రంలో విద్యాసంస్థల యాజమాన్యాలు, విద్యార్థులు స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



# యువత స్వయం ఉపాధితో ముందుకు సాగాలి

- మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్

**కల్వకుర్తి విశాలభారతి** యువత తమకున్న నైపుణ్యాలను మెరుగుపరచుకొని స్వయం ఉపాధితో ముందుకు సాగాలని కల్వకుర్తి మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆనంద్ కుమార్ అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని హైదరాబాద్ చౌరస్తాలో మండల పరిధిలోని జిల్లెల్ల గ్రామానికి చెందిన యువకులు ఎముక మహేష్, ఎముక మధు ఏర్పాటు చేసిన మిస్టర్ టీ స్టాల్ ను గురువారం ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని జిల్లెల్ల మాజీ సర్పంచ్ రాములుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆనంద్ కుమార్ మాట్లాడుతూ.. యువకులు స్వశక్తితో ఏదో ఒక వ్యాపారం చేసుకుని రాణించాలని ఆర్థికంగా ఎదగాలని ఆలోచించి టీ స్టాల్ ఏర్పాటు చేసుకున్నందుకు యువకులను అభినందించారు. అనంతరం ముఖ్య అతిథులను నిర్వాహకుల సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గోరేటి శ్రీనివాస్, రవి గౌడ్, ఎల్ ఐ సి శ్రీనివాస్ గౌడ్, ఎముక మహేష్, రాము, శ్రీను, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాసరెడ్డిని సత్కరించిన జర్నలిస్టులు..

**చిగురుమామిడి, విశాల భారతి:**కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం ఎంపీపీ, ఎంపీటీసీల పదవీ విరమణ వేడుకల సమావేశంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన టీయూడబ్ల్యూజే (ఐజేయు) చిగురుమామిడి మండల ప్రెస్ క్లబ్ సభ్యులు ఐదు సంవత్సరాలుగా ప్రజలకు సేవలందించి పదవీ విరమణ పొందుతున్న ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి ప్రెస్ క్లబ్ కన్వీనర్ పత్తెం రమేష్,కో కన్వీనర్ గాదే రఘునాథ్ రెడ్డి,జిల్లా నాయకులు జేరుపోతుల వెంకటస్వామి, ఎం ప్రకాష్ అలాగే కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే(ఐజేయు) జర్నలిస్టుల మిత్రులు జేరిపోతుల సదానందం, శేషం నరసింహచార్యులు, బొల్లుమల్ల రాజమౌళి, బొల్లి శ్రీనివాస్, ముడికే కనకయ్య, ఎనగందుల అశోక్, బుల్లి రంజిత్, సోన్నాయిల భరత్, భోజనపల్లి సాయి చరణ్,గడ్డం అనిల్ కుమార్ పాల్గొన్నారు



# కామ్రేడ్ దొడ్డి కొమరయ్యకు విప్లవ జోహార్లు

**పాలకీడు, విశాలభారతి:** గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కమిటీ సభ్యులు పోటు లక్ష్మయ్య, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గ్రామ కార్యదర్శి మేకల కనకారావు పాల్గొని మాట్లాడుతూ 1940 దశకంలలో రాచరికపు వ్యవస్థకు భూస్వామ్య పెత్తందారి వ్యవస్థకు వ్యతిరేకంగా జరిగినటువంటి పోరాటంలో కామ్రేడ్ దొడ్డి కొమరయ్య ముఖ్య పాత్ర పోషించాడు అని అన్నారు. కామ్రేడ్ దొడ్డి కొమరయ్య నాయకత్వాన్ని సహించలేని విసునూరి దేశముఖ్ రామచంద్రారెడ్డి తన గుండాలతో 1946 జూలై 4న జరిపినటువంటి కాల్పులలో కామ్రేడ్ దొడ్డి కొమరయ్య అమరత్వం పొందారు. కామ్రేడ్ దొడ్డి కొమరయ్యా 78వ వర్ధంతి సందర్భంగా రేపు అనగా 4/7 2024 తారీఖున ఖమ్మం పట్టణంలో ప్రదర్శన సదస్సు నిర్వహిస్తున్నందున పార్టీ కార్యకర్తలు అభిమానులు అందరూ విధిగా హాజరుకావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు కామన్ నవీన్ కామల్ల శ్రీను సుందరయ్య సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ సీనియర్ నాయకులు మాశెట్టి అంజయ్య, చనగాని పెద్ద సాంబయ్య,చనగాని పర్వతాలు,చనగాని లక్ష్మయ్య, వల్లపు దాసు లచ్చయ్య,వల్లపు దాసు కొమరయ్య,వల్లపు దాసు నాగయ్య,చింతమళ్ళ అంజయ్య, వల్లపు దాసు నరేష్ (లడ్డు), అరుణోదయ జిల్లా నాయకులు గండు నాగేశ్వరరావు, పోటు శ్రీహరి, సాల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# అందని జీతాలు.. కార్మికుల అవస్థలు

- జీపీ సిబ్బందికి సకాలంలో అందని వేతనాలు

**భీమదేవరపల్లి విశాల భారతి** గ్రామ పంచాయతీ సిబ్బందికి వేతనాలు సకాలంలో అందక ఇబ్బందులు పడుతున్నారు. మండల వ్యాప్తంగా 22 గ్రామ పంచాయతీలున్నాయి. ఆయా గ్రామ పంచాయతీల్లో 200 మంది మల్టీపర్పస్ కార్మికులు విధులు నిర్వరిస్తున్నారు. ప్రభుత్వం ఒక్కొక్కరికి రూ.9500 చొప్పున వేతనాన్ని అందజేస్తోంది. కానీ వేతనాలు నెలల తరబడి రాకపోవడంతో వారు ఆందోళన చెందుతున్నారు. రెండేళ్లుగా ఎస్ఎఫ్ నిధులు, ఐదు నెలలుగా సీఎఫ్సీ నిధులు నిలిచిపోయాయి. దీంతో గ్రామపంచాయతీలకు నిధులు సమకూరడం ఇబ్బందిగా నెలకొంది. ఫలితంగా సిబ్బందికి వేతనాలు అందడం లేదు. జనరల్ ఫండ్ కూడా లేకపోవడంతో జీపీ కార్మికుల జీతాలు చెల్లించడం కష్టమవుతోంది. గత ఏడు నెలలుగా జీపీ కార్మికులు జీతాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని గ్రామాల్లో పంచాయతీ కార్మికులు పారిశుద్ధ్య సేవలు చేపట్టాలంటే ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లి మధ్యాహ్నం వరకు విధులు కొనసాగిస్తారు. వీరంతా ప్రతి రోజూ రోడ్లను శుభ్రం చేయడంతో పాటు ఇంటింటా చెత్త సేకరిస్తారు. మురికి కాల్వలు శుభ్రం చేయడంతో పాటు వివిధ పనులు చేస్తున్నారు. ఇప్ప టికైనా అధికారులు, పాలకులు స్పందించి వేతనాలు చెల్లించేందుకు ప్రత్యేక చొరవ చూపాలని కార్మికులు కోరుతున్నారు.



# నీట్ విద్యార్థులకు న్యాయం చేయాలి

**సూర్యాపేట, విశాలభారతి:** నీట్ పరీక్షను రద్దుచేసి మళ్లీ నిర్వహించాలని, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని అధికారులపై చర్యలు తీసుకోవాలని, నీట్ పేపర్ లీకేజీ దోషులను కఠినంగా శిక్షించాలని గురువారం దేశవ్యాప్తంగా కేజీ టు పీజీ దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్ నిర్వహిస్తున్నట్టు వివిధ విద్యార్థి యువజన సంఘాల నాయకులు తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రం లోని చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో పిడిఎస్యూ జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి, ఎస్ ఎఫ్ ఐ రాష్ట్రఉపాధ్యక్షులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ, ఏఐ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు గోపగాని రవి, విజేఎస్ జిల్లా అధ్యక్షులు బొమ్మగాని వినయ్ , పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు నల్గొండ నాగయ్య మాట్లాడుతూ కేంద్రంలో లక్షల రూపాయలకు నీట్ పరీక్ష పత్రాలు లీకేజి చేసి ఇరవై నాలుగు లక్షల మంది విద్యార్థుల జీవితాలతో ఎన్టీఏ చెలగాటం ఆడిందని, దేశవ్యాప్త ఆందోళనలు జరుగుతున్నప్పటికీ దేశ ప్రధాని ఇప్పటి వరకు స్పందించలేదని మండిపడ్డారు. బీజేపీ పాలిత రాష్ట్రాలలో సుమారు డెబ్బై పరీక్ష, ప్రవేశ పరీక్షల పేపర్స్ లీకేజీ అయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీట్ పేపర్ లీకేజీ కి బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మరియు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (నీట్) చైర్మన్ ప్రదీప్ కుమార్ జోషి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పిడిఎస్యూ డివిజన్ ప్రధాన కార్యదర్శి పిడమర్తి భరత్, ఎస్ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి బానోత్ వినోద్ కుమార్, నాయకులు, వీరబోయిన లింగన్న తాళ్ల వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కోంరయ్యవర్ధంతి సభ ను జయప్రదం చేయండి

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్

**దేవరుప్పుల, విశాలభారతి:** తెలంగాణ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో సాగిన మహోత్తర పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జులై 4న 78వ వర్ధంతిని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్ కోరారు. బుధవారం దేవర్పుల మండల కేంద్రంలో సిపిఎం కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం గ్రామ గ్రామాన ర్యాలీలు నిర్వహించి ప్రజలను చైతన్యం చేస్తున్న క్రమంలో దేవరపల్లి మండలంలోని కడవెండి గ్రామంలో గొర్రెల కాపరి కుటుంబంలో జన్మించి కడవెండి గ్రామంలో ర్యాలీలో పాల్గొన్న వారి పైన దొరల గుండాలు కాల్పులు జరపగా ఆ కాల్పుల్లో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 1946లో మరణించాడు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఈ వెంకట్ రెడ్డి, పి బిక్షపతి, కే యాదవ రెడ్డి, జి రాములు, జి యాదగిరి, ఆర్ నారాయణ, జె శ్రీను నాయక్, కె మాల్ తదితరులు పాల్గొన్నారు.



# బెల్ట్ షాపులను నిషేధించాలి

**భద్రాచలం, విశాలభారతి:** పట్టణంలో అనేక కాలనీలలో విచ్చలవిడిగా బెల్ షాపుల నిర్వహణ కొనసాగుతా ఉందని తక్షణమే వాటిని తొలగించాలని ఎక్సైజ్ సీఐ ఆఫీసులో ఎక్సైజ్ ఎస్ఐకి మహాజన సమితి రాష్ట్ర ఆదివాసి మహిళ అధ్యక్షురాలు కంగాల రమణకుమారి ఆధ్వర్యంలో మెమోరాండం అందించడం జరిగింది ఈ సందర్భంగా కంగాల రమణకుమారి మాట్లాడుతూ భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో అనుమతులు లేకుండా ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా మద్యం బెల్ షాపులు గల్లీ గల్లీల చలివిడిగా విక్రయిస్తున్నారని వాటిని వెంటనే తొలగించి ప్రజల ప్రాణాలను కాపాడాలని ఆమె పేర్కొన్నారు. రాత్రి పగలు అనే తేడా లేకుండా నిత్యం మద్యాన్ని అమ్ముతూ ఏరులై పారిస్తున్నారని దీనికి విద్యార్థులు యువకులు అధిక శాతం బానిసలై కుటుంబాలు విచ్ఛిన్నమై పోవటానికి మద్యం కారణమవుతుందని ఆమె ఆవేదన వ్యక్తపరిచారు. మద్యం మత్తులో మహిళల్ని విచక్షణారహితంగా ర్యాగింగ్ చేస్తున్నారని అత్యలకు గొడవలకు మానభంగాలకు మద్యం కారణంగా ఉంటుందని చిన్న చిన్న కుటుంబాలు సైతం రోడ్డున పడే ప్రమాదం ఉందని ఆమె మండిపడ్డారు. ఏ గల్లీలో చూసిన యువకులు తాగి రోడ్లమీద కొట్లాడుతున్నారు అని బ్యాచిలు పెట్టి హల్చల్ చేస్తున్నారని ఆమె ఆరోపించారు. బెల్ షాపులు మద్యాన్ని అధిక రేట్లకు విక్రయిస్తున్నారని దాని వలన ఆర్థిక భారం పేద మధ్య తరగతి కుటుంబాల పైన పడుతుందని ఆమె పేర్కొన్నారు. బడి గుడి అనే తేడా లేకుండా ప్రభుత్వానిబంధనలకు వ్యతిరేకంగా పట్టణంలో మద్యం షాపులు నడిపిస్తున్నారని వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆమె తెలిపారు. రాజుపేట లో మెయిన్ రోడ్ సెంటర్లో మూడు మద్యం షాపులు ఉండటం వలన తాగిన యువకులు రోడ్డు ఇరువైపులా తూగుతూ వచ్చి పోయే వాహనాల పై పడుతున్నారని దానివల్ల అనేక ఆక్సిడెంట్లు జరుగుతున్నాయని ఆమె అన్నారు. రాజుపేటని అనుకొని చుట్టూ ఉన్న ఖాళీ ప్రదేశాల్లో అధిక సంఖ్యలో రాత్రి సమయాల్లో తాగుతూ ఉన్నారని అటువైపుగా మహిళలు పోవటానికి భయభ్రాంతులకు గురవుతున్నారని ఆమె పేర్కొన్నారు. తక్షణమే ఎక్సైజ్ శాఖ అధికారులు పరిశీలించి ప్రజలకు అసౌకర్యంగా ఉన్న మద్యం షాపులను తొలగించాలని బెల్ షాపులను సంపూర్ణంగా పట్టణంలో లేకుండా తగు చర్యలు చేపట్టాలని ఆమె వినతి పత్రంలో పేర్కొన్నారు ఈ సందర్భంగా ఎక్సైజ్ ఎస్సై స్పందించి తగు చర్యలు తీసుకుంటామని బెల్ట్ షాపులను తొలగించే దాంట్లో పై అధికారులతో చర్చించి అమలు చేస్తామని పేర్కొన్నారు.

# ఈనెల 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

**భీమదేవరపల్లి విశాల భారతి** ఈనెల 7న ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయ వంతం చేయాలని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, మండల అధ్యక్షుడు నక్క సునీల్ మాదిగ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తల సమావేశం జరిగింది. ఎమ్మార్పీఎస్ నూతన మండల కమిటీ ఎన్నిక జరగనుందని అన్నారు. 30 సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ అలుపెరుగని పోరాటంలో ఎన్నో విజయాలు సాధించినట్టు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల కోసం నిరంతరం శ్రమించినట్టు చెప్పారు. వర్గీకరణ సాధనలో చివరి దశకు వచ్చి విజయం సాధించుకోబోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్వామి బాబు, సదానందం కిరణ్, శ్రీనివాస్, కార్తీక్, వసంత్, ప్రభాకర్, రక్షిత్ తదితరులు పాల్గొన్నారు.



# మహాజనసభ విజయవంతం..

- జంగా వెంకటరమణారెడ్డి..

**చిగురుమామిడి, విశాల భారతి:**మండల కేంద్రం లోని రైతువేదిక బుధవారం నిర్వహించిన (రైతు బంధు) రైతు భరోసా కార్యక్రమంలో రైతులు ఇచ్చిన సలహాలు, సూచనలు, అభిప్రాయాలను జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి తెలిపారు. చిగురుమామిడి రైతులతో అత్యవసర మహాజన సభ అధికారుల ఆదేశాల మేరకు సమావేశం నిర్వహించారు. రైతుల వద్ద నుండి వారి విలువైన సమాచారాన్ని సేకరించిన్నట్లు సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో ఉపాధ్యక్షులు కరివేద మహేందర్ రెడ్డి,జిల్లా సహకార నోడల్ అధికారి నిర్మల మేడం సీనియర్ ఇన్స్పెక్టర్, వ్యవసాయ శాఖ విస్తరణ అధికారి రంజిత్ రెడ్డి, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# మూడు కొత్త చట్టాలపై విద్యార్థులకు అవగాహన

■ **ఎస్సై జలేందర్ రెడ్డి**



**వనపర్తి, విశాల భారతి::** బ్రిటిష్ కాలం నుంచి ఉన్న చట్టాల స్థానంలో కొత్తవాటిని రూపొందించారు. ప్రస్తుత కాలమాన పరిస్థితులకు అనుగుణంగా మార్పులు, చేర్పులతో వీటిని రూపొందించగా.. న్యాయసంబంధ విధానాలను సరళతరం చేయడం తోపాటు తీవ్రమైన నేరాల్లో కఠినమైన శిక్ష విధించేలా సెకన్లలో మార్పులు చేశారని రూరల్ ఎస్సై జలంధర్ రెడ్డి అన్నారు. పిటీ కేసుల్లో నేరాలకు పాల్పడిన వారికి సమాజ సేవ శిక్ష విధించడం, నేరాల్లో డిజిటల్ సాక్ష్యాధా రాలకు ప్రాధాన్యత, ఏ పోలీస్ స్టేషన్ పరిధిలోనైనా ఫిర్యాదుకు అవకాశం కల్పించడమేకాక ఇంటి నుంచే ఆన్లైన్ లో ఫిర్యాదు చేసేలా ఈ చట్టాల ద్వారా వెసులుబాటు కల్పించారన్నారు. రూరల్ ఎస్సై జలంధర్ రెడ్డి మాట్లాడుతూ.. న్యాయ వ్యవస్థపై మరింత విశ్వాసం పెంపొందించడంతో పాటు కేసుల సత్వర పరిష్కారానికి ఈ నూతన చట్టాలు అవకాశం కల్పిస్తాయని, ఇప్పటి వరకు అమల్లో ఉన్న సీఆర్పీసీ, ఐపీసీ, ఎవిడెన్స్ యాక్ట్ చట్టాలను మార్చి బీఎన్ఎస్ఎస్, బీఎన్ఎస్, భారతీయ సాక్ష్య అధీనియం చట్టాలను అమలు చేయనున్నారు. ఇందులో క్రిమినల్ ప్రొసీజర్ కోడ్(సీఆర్ పీసీ) స్థానంలో భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (బీఎన్ఎస్ఎస్), ఇండియన్ పీనల్ కోడ్ (ఐపీసీ) స్థానంలో భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ స్థానంలో భారతీయ సాక్ష్య అధీనియం చట్టాలు రానున్నాయి అని అన్నారు.

**ప్రామాణికంగా డిజిటల్ సాక్షాలు:**

భారతీయ నాగరికత సురక్ష సంహిత 2023 క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (సి ఆర్ పీసి)1973 స్థానంలో తీసుకొచ్చారు. బిఎన్ఎస్ఎస్ ద్వారా ఏడేళ్ల కన్నా ఎక్కువ జైలు శిక్ష విధించే నేరాలకు ఫోరెన్సిక్ విచారణలు తప్పనిసరి చేశారు. అన్ని ట్రయల్స్, విచారణలు, ప్రొసీడింగ్లను ఆన్ లైన్ లో నిర్వహించే వెసులుబాటు కల్పించినప్పటికీ డిజిటల్ సాక్షాలను సైతం ఆమోదించారు. ఈ చట్టం ద్వారా 15 రోజుల వరకు పోలీస్ కస్టడీని అమలు చేస్తోంది. చట్టంలో 60 నుంచి 90 రోజుల్లో జ్యుడీషియల్ కస్టడీ కి అనుమతులు ఉంటుంది. భారతీయ నాగరికత సురక్ష సంహిత2023 ని గత ఏడాది ఆగస్టు 11న క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ స్థానంలో అమలు చేశారన్నారు.



# నిరుద్యోగ సమస్యలు తీర్చాలి

■ **బీజేవైఎం ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతి పత్రం**

**కల్వకుర్తి విశాల భారతి** తెలంగాణ రాష్ట్రంలో నెల కొన్న ప్రధానమైన సమస్య నిరుద్యోగంపై ప్రభుత్వం వెంటనే స్పందించి ఉద్యోగ నియామకాలు చేపట్టి నిరుద్యోగుల సమస్యలను తీర్చాలని నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండల బీజేవైఎం అధ్యక్షుడు గణేష్ ముదిరాజ్ అన్నారు. ఈ మేరకు బీజేవైఎం నాయకులతో కలిసి బుధవారం తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. నీళ్ళు, నిధులు , నియామకాలు అనే నినాదంతో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో ఆనాటి నుంచి ఈనాటి వరకు ఉద్యోగ నియామకాల్లో జాప్యం జరుగుతూ ఇచ్చిన నోటిఫికేషన్లు అవకతవకలు ఏర్పడడం వల్ల నోటిఫికేషన్ రద్దవడం ఇలాంటి సమస్యలతో నిరుద్యోగులు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆరెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు మొండి చెయ్యి చూపించినట్లుగానే కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే పంథాలో నడుస్తూ హామీలను నెరవేర్చకుండా మోసం చేస్తుందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రాష్ట్రంలో వెంటనే ఉద్యోగ నియామకాలు చేపట్టి నిరుద్యోగ సమస్యను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజేందర్ గౌడ్, బ్రహ్మాచారి, సందీప్, కొమ్ము శీను, బండి మల్లేష్, రాము, మహేష్, విజేందర్, రాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## లైట్ మోటార్ వెహికల్ యూనియన్

# నూతన కమిటీ ఎన్నిక

**అనంతగిరి, విశాలభారతి:** కోదాడ పట్టణంలోని లైట్ మోటార్ వెహికల్ యూనియన్ బిఎస్ఎన్ఎల్ ట్యాక్స్ స్టాండ్ ఆధ్వర్యంలో నూతన కమిటీనీ బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా గరిడేపల్లి రమేష్, ఉపాధ్యక్షులుగా గుగులోతు వాసు, కార్యదర్శిగా చేపల శ్రీను, కార్యవర్గ సభ్యులు బి శంకర్ ఎం శేఖర్ సిహెచ్ హరీష్ డి సైదులు జి ధర్మరాజు ఎస్.కె నిసర్, గౌరవ సలహాదారులుగా ఆవుల శ్రీను ఏపూరి రాములను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులుగా ఎస్ కే అల్తాఫ్, జి నవీన్,వంగూరి నర్సయ్య తదితరులు పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ట్రిపుల్ ఐటీకి 12 మంది విద్యార్థులు ఎంపిక

**ఆర్మూర్, విశాల భారతి** ఆలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 12 మంది విద్యార్థులు బాసర ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించినట్లు ఆలూరు పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం. నరేందర్ తెలిపారు. రశ్మిత, సంజన, భవజ్ఞ, కావ్య శ్రీ, దీక్షిత, శరణ్య, సవిత, చాముండేశ్వరి, సదానంద్, మధు, దేవానంద్ ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు.




# ప్రమాద బీమా కుటుంబానికి ధీమా

■ **పోస్టల్ సూపరింటెండెంట్ వడ్లమూడి వేంకటేశ్వర్లు**

**పాలకీడు, విశాలభారతి:** ప్రమాద బీమా తీసుకున్న వారి కుటుంబాలకు ఈ ప్రమాద బీమా ధీమాగా ఉంటుందని సూర్యాపేట డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ వడ్లమూడి వెంకటేశ్వర్లు అన్నారు. నేరేడుచర్ల మండల పరిధిలోని మేడారం గ్రామంలో ఇండియన్ పోస్టల్ పేమెంట్ బ్యాంక్ ద్వారా గ్రామానికి చెందిన మామిడి నాగయ్య గత ఆరు నెలల క్రితం టాటా ఏఐజి నుండి పదిలక్షల ప్రమాద బీమా తీసుకొని మార్చి 12న రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందడంతో మృతుని భార్య మామిడి సునీత కుటుంబ సభ్యులకు 10 లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్కును అందించి గ్రామంలో ఏర్పాటు చేసిన ఆర్థిక అక్షరాస్యత నగదు రహిత సేవల అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు గ్రామాల్లో ఏ ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నా,లేకున్నా కేంద్ర ప్రభుత్వ కార్యాలయం అయిన పోస్ట్ ఆఫీస్ ప్రజలందరికీ అందుబాటులో ఉంటుందని పోస్ట్ ఆఫీస్ ద్వారా అందించే అన్ని రకాల పథకాలను ఇంటింటికి చేరవేయడం కోసం తమ సిబ్బంది కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ ప్రమాద బీమా తీసుకునే వారికి సంవత్సరానికి రూ.520 కట్టి ప్రమాదం జరిగితే 10 లక్షల రూపాయలు అందుతాయని ఈ అమౌంట్ రోజు రూపాయి 50 పైసలు పడుతుందని తెలిపారు. కార్యక్రమంలో హుజూర్నగర్ పోస్టల్ సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ గౌని సురేష్, అసిస్టెంట్ మేనేజర్ లక్ష్మణ్, మెయిల్ వర్సెల్ జి కోటయ్య, పంచాయతీ కార్యదర్శి ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.



# వీడ్కోలు సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే

**మరిపెడ, విశాలభారతి:** మండల కేంద్రంలో మరిపెడ మండల పరిషత్ నందు ఎంపీపీ ,ఎంపీడీసీల వీడ్కోలు సమావేశానికి డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ పాల్గొన్నారు. మరిపెడ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు నాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఎంపీపీ,వైస్ ఎంపీపీ,ఎంపీటీసీలకు శాలువతో సన్మానించి సత్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ రిజర్వేషన్ లో భాగంగా ఎంపీపీ, జడ్పిటిసి,మున్సిపల్ చైర్ పర్సన్ మహిళలు రాజకీయంగా ఎదగడానికి,సేవ చేయడానికి అవకాశం రావడం సంతోషించదగ్గ విషయం అన్నారు. అనైతిక కారణాల వలన పదవి కాలం పెంచలేదన్నారు. గత ఐదు సంవత్సరాలు మరిపెడ మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ పలు అభివృద్ధి పనులు చేశారని,మరో అవకాశం వస్తే ప్రజలకు మళ్లీ సేవ చేసే భాగ్యం కలగాలన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ శారద రవీందర్ నాయక్,మున్సిపల్ చైర్ పర్సన్ సింధూర ఎంపీటీసీలు,మాజీ సర్పంచులు, కార్యదర్శిలు ఇంకా తదితరులు పాల్గొని ఘనంగా వీడ్కోలు పలికారు.

# బాధ్యతలు స్వీకరించిన అమరేందర్ రెడ్డి



**తుర్కయంజాల్,విశాలభారతి:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ నూతన కమీషనర్ గా కె.అమరేందర్ రెడ్డి బుధవారం భాద్యతలు స్వీకరించారు. తదనంతరం కమిషనర్ పలు విభాగాలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మున్సిపాలిటీ అభివృద్ధికోసం కౌన్సిలర్లతో, అధికారులతో, ప్రజలతో కలిసి సమష్టి కృషితో ముందుకెళ్తామన్నారు. నూతన కమిషనర్ అమరేందర్ రెడ్డికి పలువురు కౌన్సిలర్లు, అధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు.



# డివిజన్ పరిధిలో సమస్యలు పరిష్కరించండి

■ **బిఆర్ఎస్ నాయకులు ధాత్రీనాథ్ గౌడ్**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని బిఆర్ఎస్ నాయకులు నిమ్మల ధాత్రినాథ్ గౌడ్ కోరారు. అంబేద్కర్ నగర్ కాలనీ వాసుల సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై ధాత్రినాథ్ గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని వారి నివాసంలో బుదవారం మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ మేరకు అంబేద్కర్ నగర్ కాలనీలో స్మశాన వాటికను అభివృద్ధి చేయాలని,కాలనీలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్,కరెంట్ స్తంభాలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే గాంధీని వినతి పత్రంలో కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ అంబేద్కర్ నగర్ కాలనీలో నెలకొన్న సమస్యలు అసంపూర్తిగా మిగిలిపోయిన స్మశాన వాటిక పనులను త్వరలోనే అభివృద్ధి చేస్తామని, కాలనీలో అన్ని రకాల మౌలిక వసతులు కల్పించేందుకు, స్మశాన వాటికను అన్ని హంగులతో సకల సౌకర్యాలతో తీర్చిదిద్దుతామని చెప్పారు. స్మశాన వాటిక చుట్టూ ప్రహరీ గోడ నిర్మిస్తామని,స్నానపు గదులు,మంచి నీటి వసతి,దాహన సంస్కరణ వాటిక,సీసీ రోడ్లు వంటి అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని,అతి త్వరలో చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూస్తామని తెలియచేసారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు,అంబేద్కర్ నగర్ కాలనీ వాసులు నాగరాజు, గోపాల్, కేశవ్, బాబీ,సీతారాం, తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణ వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలి

■ **వెస్ట్ జోన్ జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి**



**శేరిలింగంపల్లి,విశాలభారతి:** రహదారులని శుభ్రం చేయడం ద్వారా పోగయ్యే చెత్తతోపాటు కాలనీలలో పేరుకుపోయే నిర్మాణ వ్యర్థాలను గుత్తేదారు ఎప్పటికప్పుడు తొలగించాలని శేరిలింగంపల్లి వెస్ట్ జోన్ జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం వెస్ట్ జోన్ పరిధిలోని పటాన్చెరువు, ఆర్సీపురం,సర్కిల్లో జెడ్ సి బుధవారం పర్యటించి సంబంధిత అధికారులును వీటిపై పకడ్బందీ పర్యవేక్షణ చేపట్టాలని కోరారు.

ఈ సందర్భంగా పలు ప్రాంతాలలో రహదారులు డ్రైనేజ్ మార్కెట్ డ్రైన్లు స్మశాన వాటిక రైతుబజార్ మ్యాక్స్ సొసైటి ఇతర అంశాలను పరిశీలించారు .ఈ సందర్భంగా జెడ్ సి మాట్లాడుతూ అధికారులు క్షేత్రస్థాయిలో మరింత పర్యవేక్షణతో పనిచేసే రహదారులను శుభ్రం చేసెలా పరిశుభ్రత నెలకొనేలా చూడాలని సూచించారు.వర్షాకాలం నేపథ్యంలో ముంపు సమస్యలు లేకుండా నాళాలు డ్రయిన్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు.చెరువులు కబ్జాకు గురికాకుండా ఫెన్సింగ్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.బాక్స్ డ్రైన్ నాలాల నిర్మాణాలను నాణ్యతతో సకాలంలో పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. జెడ్సి వెంట డిసి సురేష్, ఇతర విభాగం అధికారులు ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

# మెరుగైన వసతుల కల్పనకు కృషి చేస్తా

■ **కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**



**శేరిలింగంపల్లి,విశాలభారతి:** శేరిలింగంపల్లి డివిజన్ అభివృద్ధి కి ప్రత్యేక దృష్టి సారించి మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటానని స్థానిక కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు.డివిజన్ పరిధిలోని ఇందిరా నగర్ లో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్డు పనులను బుదవారం పరిశీలించారు.ఈ మేరకు కార్పొరేటర్ ను స్థానిక నాయకులు శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన పాదయాత్రల ద్వారా ప్రజల నుండి వస్తున్న ఫిర్యాదులను ఎప్పటికప్పుడు తెలుసుకొని జవాబుదారీగా పనిచేస్తున్నట్లు చెప్పారు. ఆయా సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.డివిజన్ లోని బస్తీలలో గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇప్పటికే దాదాపుగా పూర్తవ్వగా మిగిలిన బస్తీలలో అధునాతన సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. స్థానిక వాసులకు ఇబ్బంది కలగకుండా పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, ఆఫ్జల్, సయ్యద్ నయీమ్,గోపాల్ యాదవ్, షఫీక్ అహ్మద్, రాజన్, వెంకటేష్, ప్రసాద్, నరేష్, ముకేష్ సింగ్, వేణు, నారాయణ, రామి రెడ్డి, నర్సింగ్ రావు, సుబ్రహ్మణ్యేశ్వర రావు, నీరజ రాణి, రెడ్డి, సింగ్, రామ్, సత్తర్, రమేష్, కశిం, నదీమ్ తదితరులు పాల్గొన్నారు.





# జీవో 60ని పకడ్బందీగా అమలు చేయాలి

■ **వేతనాల పెంపుకై డిఎంఈ, వైద్య విధాన పరిషత్ కమిషనర్ కార్యాలయాల ముట్టడి**

**వనపర్తి, విశాల భారతి::** డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ పరిధిలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రులు, ప్రభుత్వ మెడికల్ కళాశాలలో, తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలోని జిల్లా, ఏరియా, సి హెచ్ సి ఆస్పత్రులలో పనిచేస్తున్న శానిటేషన్ పేషంట్ కేర్ సెక్యూరిటీ సూపర్వైజర్ కార్మికులకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ బుధవారం హైదరాబాదు కోఠిలోని డిఎంఈ, టీవీవిపి కార్యాలయాలను.. వనపర్తి జిల్లా పరిధిలోని వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి, వనపర్తి మెడికల్ కళాశాల, ఆత్మకూర్ విపనగండ్ల, ఖిల్లా ఘనపూర్ రేవల్లి సి హెచ్ సి ల శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ వందలాది మంది కార్మికులు తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)ఆధ్వర్యంలో ముట్టడించారు. ఈ సందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూ.. దగుల్బాజీ ఏజెన్సీ కాంట్రాక్టర్లు జీవో నెంబర్ 60ని తుంగలో తొక్కి ఆసుపత్రి కార్మికుల శ్రమ వేతనాలను దోపిడి చేస్తున్నారని అన్నారు. ఆస్పత్రి కార్మికుల వేతనాల చెల్లింపులలో పారదర్శకత లోపించిందని ఒక్కో ప్రాంతంలో ఒక్కో ఆసుపత్రులలో తీవ్రమైన వ్యత్యాసాలతో అస్తవ్యస్తంగా ఉన్నాయని ధ్వజమెత్తారు. ప్రాణాలను తెగించి ప్రజలకు సేవలందిస్తున్న కార్మికులకు కనీస వేతనం 26 వేలకు పెంచాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనాలు అమలు చేయాలని పండగ జాతీయ ఆర్జిత సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిచో పోరాటం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జనరల్ ఆస్పత్రి, మెడికల్ కళాశాల, వీపనగండ్ల, ఆత్మకూర్, ఖిల్లా ఘనపూర్, రేవల్లి సి హెచ్ సి ల కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీకి పట్టుబడ్డ తహసిల్దార్

■ **రూ.8 వేలు లంచం తీసుకుంటూ దొరికిన అవినీతి మింగలం**



**వనపర్తి, విశాల భారతి::** రెవెన్యూ శాఖలో అవినీతి మింగలం లంచం తీసుకుంటూ బుధవారం పట్టుపడ్డారు. వనపర్తి జిల్లా గోపాల్ పేట రెవెన్యూ తహసిల్దార్ గా పనిచేస్తున్న ఎస్. శ్రీనివాసులు 8 వేలు రూపాయలు లంచం తీసుకుంటున్న అతన్ని ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఏసిబి అధికారుల వివరాల ప్రకారం.. గోపాల్పేట మండలం జింకల బీడు తాండకు చెందిన మూడవత్ పాండు వ్యక్తి దగ్గర నుంచి నాలా కన్వర్షన్ కోసం 8 వేలు రూపాయలు డిమాండ్ చేయడంతో ఏసీబీకి ఆశ్రయించినట్లు అధికారులు వెల్లడించారు. బుధవారం తహసిల్దార్ కార్యాలయంలో నేరుగా బాధితుడు తహసిల్దార్ కి లంచం ఇస్తుండగా ముందస్తు ప్రణాళిక ప్రకారం తాసిల్దార్ శ్రీనివాసులును పట్టుకొని అరెస్టు చేశారు.

# వైద్య పోస్టుల్లో అభ్యంతరాల కోసం దరఖాస్తు

**వనపర్తి, విశాల భారతి ::** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జాతీయ ఆరోగ్య మిషన్ కింద ( ఎం ఎల్ హెచ్ పి) కి దరఖాస్తు చేసిన వారు, మెరిట్ లిస్ట్ ఆధారంగా ఏవైనా అభ్యంతరాలు ఉంటే 4,5 తేదీలలో దరఖాస్తులు ఇవ్వాల్సిందిగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జయ చంద్రమోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. గడువు తర్వాత అభ్యంతరాల దరఖాస్తులు పరిగణలోకి తీసుకోరని మరిన్ని వివరాల కోసం జిల్లా వైద్య ఆరోగ్య జిల్లా కార్యాలయంలో సమాచారం తెలుసుకోవాలన్నారు.

# జిల్లా కలెక్టర్ గా అదనపు బాధ్యతలు

**వనపర్తి, విశాల భారతి::** వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తన వ్యక్తిగత కారణాల వల్ల జులై 4వ తేదీ నుండి జులై 25 వరకు సెలవు పై వెలుచున్నందున వారి స్థానంలో నేటి నుండి అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ను వనపర్తి జిల్లా కలెక్టర్ గా పూర్తి బాధ్యతలు అప్పగిస్తూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. సెలవు అనంతరం తిరిగి ఆదర్శ్ సురభి వనపర్తి కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# గీతం అధ్యాపకురాలికి సీఎస్ఐఆర్ పరిశోధనా ప్రాజెక్టు

**పటాన్ చెరు,విశాలభారతి:** హైదరాబాద్ లోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగంకు ది కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ (సీఎస్ఐఆర్) ప్రతిష్టాత్మక పరిశోధన ప్రాజెక్టును మంజూరు చేసినట్టు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. 'కాస్కేడ్ ఉత్ప్రేరకము ద్వారా కోఎంజెమ్ పునరుత్పత్తితో సమన్వయ ఫోటో బయోక్యాటలిటిక్ హైడ్రోజన్: ఉత్పత్తి' పేరిట చేపడుతున్న ఈ పరిశోధన ప్రాజెక్టు 36 నెలల వ్యవధిలో పూర్తిచేయాలని సీఎస్ఐఆర్ వర్గాలు స్పష్టీరించినట్టు తెలిపారు. యాస్పైర్ పథకం కింద ఈ పరిశోధనకు గాను రూ.25.42 లక్షల గ్రాంటును మంజూరు చేశారని, డాక్టర్ గౌసియా బేగం ఈ ప్రాజెక్టుకు ప్రధాన పరిశోధకురాలిగా వ్యవహరిస్తారన్నారు.ఎమ్మెస్సీ (కెమిస్ట్రీ)తో పాటు లెక్చరర్షిప్ (నెట్) లేదా గేట్ అర్హత సాధించిన వారు ఈ ప్రాజెక్టులో జూనియర్ రీసెర్చ్ ఫెలో (జేఆర్ఎఫ్)గా పనిచేయవచ్చని, వారికి నెలకు రూ.37 వేల స్టయిఫండ్ లభిస్తుందని తెలియజేశారు. ఆసక్తి గల అభ్యర్థులు మరింత సమాచారం కోసం డాక్టర్ గౌసియాను 70933 41504లో సంప్రదించాలని, లేదా qbegum@gitam.edu కు ఈమెయిల్ చేయాలని సూచించారు. సీఎస్ఐఆర్ నుంచి పరిశోధనా ప్రాజెక్టు పొందిన డాక్టర్ గౌసియా బేగంను గీతం హైదరాబాద్ అదనపు: ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ఇన్చార్జి ప్రిన్సిపాల్. డాక్టర్ ఎం.జి తదితరులు అభినందించి, గడువులోగా పరిశోధనను పూర్తిచేయమని సలహా ఇచ్చినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# విక్టరీ వెంకటేష్, అనిల్ రావిపూడి ప్రొడక్షన్ నెం 58 ప్రారంభం



విక్టరీ వెంకటేష్, బ్లాక్ బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి వారి కాంబినేషన్లో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ ప్రొడక్షన్ నెం. 58 కోసం హ్యాట్రిక్ బ్లాక్ బస్టర్లను పూర్తి చేయడానికి సిద్ధంగా ఉన్నారు. రెండు హిలేరియస్ హిట్‌ల- F2, F3 తర్వాత వారు ఒక ఇంట్రస్టింగ్ ప్రాజెక్ట్ కోసం మరోసారి చేతులు కలిపారు. దిల్ రాజు సమర్పణలో శిరీష్ ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్న ఈ చిత్రం ఈ రోజు హైదరాబాద్‌లో అత్యంత గ్రాండ్‌గా ప్రారంభమైంది. ముహూర్తం షాట్‌కు సురేష్ ప్రొడక్షన్స్ నిర్మాత సురేష్ బాబు కెమెరా స్విచాన్ చేయగా, గీతా ఆర్ట్స్ నిర్మాత అల్లు అరవింద్ క్లాప్ కొట్టారు. దర్శకుడు వంశీ పైడిపల్లి స్క్రిప్ట్‌ని మేకర్స్‌కి అందజేశారు. లెజెండరీ డైరెక్టర్ రాఘవేంద్రరావు గౌరవ దర్శకత్వం వహించారు. ఈ న్యూ మూవీ హీరో, అతని ఎక్స్ గర్ల్ ఫ్రెండ్, అతని ఎక్స్ లెంట్ వైఫ్.. ఈ మూడు పాత్రల చుట్టూ తిరిగే ఎక్స్ ట్రార్డినరీ ట్రైయాంగిల్ క్రైమ్ ఎంటర్‌టైనర్. ఈ చిత్రంలో వెంకటేష్ సరసన మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ ముగ్గురూ ఇప్పటికే రెండు బ్లాక్‌బస్టర్‌లను అందించిన నేపథ్యంలో, వారి కాంబినేషన్‌లో మరో చిత్రం కోసం సినీ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రేక్షకులు మునుపెన్నడూ లేని అనుభూతిని అందించడానికి టాప్ టెక్నిషియన్స్ ఈ సినిమా కోసం పని చేస్తున్నారు.



## మాస్ కా దాస్ విశ్వక్ సేన్'లైలా' లాంచ్



ఇది నిజంగా సర్ ప్రైజింగ్, డేరింగ్ స్టెప్. ఈ జనరేషన్ హీరోలెవరూ లేడీ క్యారెక్టర్ చేయడానికి సాహసం చేయరు. అయితే, డిఫరెంట్ జానర్‌ల చిత్రాలను చేస్తున్న మాస్ కా దాస్ విశ్వక్సేన్, షైన్ స్క్రీన్స్ సాహు గారపాటి నిర్మిస్తున్న తన లేటెస్ట్ మూవీ 'లైలా'లో మ్యాన్ అండ్ విమన్ గా కనిపించనున్నారు. రొమాంటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందనున్న ఈ చిత్రానికి రామ్ నారాయణ్ దర్శకుడు. విశ్వక్సేన్‌ను లైలాగా మునుపెన్నడూ లేని క్యారెక్టర్ లో ప్రజెంట్ చేయడానికి పవర్ ఫుల్ స్క్రిప్ట్‌ను సిద్ధం చేశారు. బ్రేవ్ అండ్ టఫ్ క్యారెక్టర్ ని అంగీకరించడం మెంటల్ గా ఫిజికల్ గా ఛాలెంజ్ తో కూడుకున్నది. ఈరోజు, మేకర్స్ లైలా ఐ లుక్‌ని రిలీజ్ చేశారు. విశ్వక్ సేన్ లైలాగా ఛార్మింగ్ లుక్ తో అదరగొట్టారు. విశ్వక్సేన్‌కి ఇది బ్యూటీఫుల్ మేక్ఓవర్. అతను పర్ఫెక్ట్ గా విమన్ లా కనిపించిన లుక్ అద్భుతంగా ఉంది. ఫిమేల్ గెటప్‌లో విశ్వక్‌లా మరే యాక్టర్ కనిపించి ఉండరనడంలో సందేహం లేదు. ఆ పాత్రకు ఆయన ఎంత అద్భుతంగా సూట్ అయ్యాడో ఆ కళ్లను చూస్తేనే అర్థమవుతుంది. లైలాగా విశ్వక్సేన్ కంప్లీట్ ఫేస్ ని చూసేందుకు ఎక్సయిమెంట్ మరింతగా పెంచింది. ఈ సినిమా పూజా కార్యక్రమాలతో ఈరోజు గ్రాండ్ గా లాంచ్ అయ్యింది. ముహూర్తపు సన్నివేశానికి దర్శకుడు కె. రాఘవేంద్రరావు క్లాప్ ఇవ్వగా, దర్శకుడు హరీష్ శంకర్ కెమెరా స్విచాన్ చేశారు. స్క్రిప్ట్‌ను నిర్మాతలు వెంకట సతీష్ కిలారు, జెమినీ కిరణ్ మేకర్స్‌కి హ్యాండోవర్ చేశారు.

## సరైన సమయంలో సహాయం చేసేవాడు దేవుడు

నా పుట్టినరోజు సందర్భంగా రామ్ చరణ్ అన్న ఇంటికి పిలిచినపుడు వారికి నా మీదున్న ప్రేమకి చాలా సంతోషపడ్డా అని జానీమాస్టర్ తన ఆనందాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా జానీ మాస్టర్ మాట్లాడుతూ.. మెగా వాళ్ల ఇంటికి వెళ్ళాక మెగాస్టార్ చిరజీవి ఆశీర్వాదం తో పాటు చరణ్ అన్న ఉపాసన కొణిదెల వదిన నాకు ఇచ్చిన మాటకి నా సంతోషం 1000 రెట్లు పెరిగింది. నేను ఇదివరకు అడిగిన సహాయాన్ని గుర్తుంచుకుని మా డ్యాన్సర్స్ యునియన్ టి. ఎఫ్. టి. టి. డి. ఎ లో 500+ కుటుంబాలకి హెల్త్ ఇన్స్యూరెన్స్ అందేలా వారు అండగా నిలబడతామన్నారు. అడిగిన సహాయాన్ని గుర్తుంచుకుని, ఇచ్చిన మాటకి విలువనిస్తూ, అన్ని కుటుంబాలని చేరదీయడం మామూలు విషయం కాదు. మా అందరి మనసులో కృతజ్ఞత భావం ఎల్లకాలం ఉంటుంది. మా అందరి తరపు నుండి అన్న, వదినలకి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. మీలాంటి వారితో కలిసి పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు.

## పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో 'రాచరికం'



అప్సరా రాణి, విజయ్ శంకర్, వరుణ్ సందేశ్ ప్రధాన పాత్రల్లో గతంలో ఎన్నడూ చూడని కథతో 'రాచరికం' అనే మూవీ రాబోతోంది. ఈశ్వర్ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ సినిమాను చిల్ బ్రోస్ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీకి సురేష్ లంకలపల్లి కథ, కథనాన్ని అందిస్తూ దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ సినిమాకు సంబంధించి పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా సాగుతున్నాయి. ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా పర్ఫెక్ట్ అవుట్ పుట్ తీసుకొస్తున్నారు మేకర్స్. రీసెంట్ గా రాచరికం మూవీ నుంచి హీరోయిన్ అప్సరా రాణి స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేయగా ప్రేక్షకుల నుంచి భారీ రెస్పాన్స్ వచ్చింది. కాళీ మాత ఉగ్ర రూపం దాల్చితే, రక్తంతో ఒళ్లంతా తడిసి ముద్దైతే ఎలా ఉంటుందో.. ఈ పోస్టర్‌లో అప్సరా రాణి అలా కనిపించారు. ఈ పోస్టర్ చూస్తుంటే అప్సరా రాణికి అద్భుతమైన పాత్ర లభించినట్టుగా కనిపిస్తోంది. థ్రిల్లింగ్ కాన్సెప్ట్, డిఫరెంట్ కంటెంట్, సగటు ప్రేక్షకుడిని కట్టిపడేసే సన్నివేశాలతో ఈ సినిమాను రూపొందిస్తున్నారు. ఈ చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు సారథి స్టూడియోస్ లో శరవేగంగా జరుగుతున్నాయి. చివరిదశ పనుల్లో ఉన్న ఈ సినిమాపై జనాల్లో అంచనాలు క్రియేట్ అయ్యాయి.

## ఇదంతా మీ వల్లే.. అని ఎమోషనల్ అవుతున్న ఊర్వశి!

బాలీవుడ్ నటి ఊర్వశి రౌతేలా గురించి సోషల్ మీడియా ఉపయోగించే వారికి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఎప్పుడు సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే ఈ భామ 2024లో ఇన్‌స్టాగ్రామ్‌లో అత్యధిక ఫాలోవర్లు కలిగిన టాప్ 10 భారతీయులలో ఒకరుగా గుర్తింపు తెచ్చుకుంది. ఈమెకు ఇంస్టాగ్రామ్ లో సుమారు 72.9 మిలియన్ల మంది ఫాలోవర్స్ ఉన్నారు. భారతదేశంలోనే అత్యధికంగా అభిమానులు ఫాలో అవుతున్న నటీమణులలో ఒకరుగా గుర్తింపు తెచ్చుకోవడం తో పాటు ఈ ఘనత సాధించిన అతి తక్కువ వైశం వ్యక్తిగా కూడా ఊర్వశి రౌతేలా ఇప్పడు బాగా పాపులర్ అయ్యారు. ఊర్వశి రౌతేలా ఫార్చ్ టాప్ 10 లిస్టులో ఎంట్రీ ఇవ్వడం అందరిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. 2013లో సినీ ఇండస్ట్రీ లోకి అడుగుపెట్టిన ఈ బ్యూటీ నెట్వర్క్ ఇప్పుడు 770 కోట్లు అని అంచనా. అయితే ఇది ఆమెకు వారసత్వంగా వచ్చిన ఆస్తి కాదు.. ఇందులోని ప్రతి రూపాయి ఆమె ఎంతో కష్టపడి సంపాదించింది. ఆమెకు ఇంస్టాగ్రామ్ లో ఉన్న ఫాలోయింగ్ పలువురు టాప్ రేంజ్ బాలీవుడ్ సెలబ్రిటీలను ఎప్పడో దాటేసింది. ఒకరకంగా చెప్పాలి అంటే కింగ్ కోహ్లీ, మన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కంటే కూడా ఈమెకే ఇంస్టాగ్రామ్ లో ఫాలోయింగ్ ఎక్కువ. ఇదంతా ఆమె తన పట్టుదలతో, ఎంతో క్రమశిక్షణతో సాధించిన విజయం. గతంలో ఒకసారి ద యంగెస్ట్ ఇండియన్ అచీవర్ రికార్డ్ ఫోర్బ్స్ టాప్ 10 లిస్టులో ఈమె పేరు నమోదయింది. సంవత్సరాలు గడిచే కొద్దీ ఈ రికార్డులు పెరుగుతున్నాయి తప్ప తగ్గే సూచనలు కనిపించడం లేదు. గత కొద్ది సంవత్సరాలుగా భారత దేశంలోనే కాకుండా ఇంటర్నేషనల్ ప్లాట్ఫామ్స్ లో కూడా ఊర్వశి రౌతేలా బాగా పాపులర్ అయింది. ప్రస్తుతం చేతిలో ఎన్నో ప్రాజెక్ట్తో క్షణం కూడా తీరిక లేకుండా బిజీగా ఉన్న ఊర్వశి రౌతేలా.. తన ఖాతాలో చేరిన మరొక అరుదైన రికార్డు గురించి ఎంతో మెరిసిపోయారు." ఇది నేను ఎంతో కష్టపడి సొంతంగా సంపాదించుకున్నటువంటి అభిమానం. మీ అందరి సహాయం వల్లే నాకు ఇంత సక్సెస్ అందుతోంది. సోషల్ మీడియాలో మీరందరూ నా మీద చూపించేటటువంటి ప్రేమ, అభిమానం నన్ను ఎన్నో అవరోధాలను దాటించడంలో సహాయపడుతోంది.. ఈరోజు మీ అందరి సహకారంతోటే నేను ఈ అరుదైన గుర్తింపు తెచ్చుకోగలిగాను" అని ఊర్వశి రౌతేలా తను ఆనందాన్ని వ్యక్తీకరించారు. Also Read - దేశంలో బిగ్గెస్ట్ సూపర్‌స్టార్‌గా ప్రభాస్ ఎలా ఎదిగాడు? అంతేకాదు తనని ఎంతగానో అభిమానించి ఆదరించే అభిమానులు ఎప్పడూ తన పట్ల గర్వంగా ఉండేలా ప్రవర్తిస్తానని ఈ నేపథ్యంలో ఆమె పేర్కొన్నారు. తన అభిమానులు తనకు అందిస్తున్నటువంటి ప్రేమ ఆదరణ ఆమెకు ముఖ్యమని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆమె గ్లోబల్ ఇండియన్ సూపర్ స్టార్ ఊర్వశి రౌతేలా, జెస్సీ గిల్ చిత్రాలతో చాలా బిజీగా ఉన్నారు. ఇవి కాక అక్షయ్ కుమార్ నటిస్తున్న వెల్కమ్ 3, నందమూరి బాలకృష్ణ NBK109 లాంటి పెద్ద ప్రాజెక్ట్స్ లోకూడా ఆమె నటిస్తున్నారు.



## ఆగస్టు 2న వరల్డ్ వైడ్ గా ఆపరేషన్ రావణ్



రక్షిత్ అట్లూరి హీరోగా రాధికా శరత్ కుమార్ ముఖ్య పాత్రలో నటిస్తున్న కొత్త సినిమా "ఆపరేషన్ రావణ్". ఈ చిత్రాన్ని ధ్యాన్ అట్లూరి నిర్మాణంలో న్యూ ఏజ్ సస్పెన్స్ థ్రిల్లర్ గా దర్శకుడు వెంకట సత్య తెలుగు మరియు తమిళ బాషల్లో రూపొందిస్తున్నారు. సంగీర్తన విపిన్ హీరోయిన్ గా నటిస్తోంది. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న "ఆపరేషన్ రావణ్" సినిమా రిలీజ్ డేట్ ను ఈరోజు మేకర్స్ అనౌన్స్ చేశారు. ఈ చిత్రాన్ని ఆగస్టు 2న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తున్నట్లు వారు వెల్లడించారు. "ఆపరేషన్ రావణ్" రిలీజ్ డేట్ అనౌన్స్ మెంట్ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్ పై ఓ సైకో స్టోరీ అనే క్యాప్షన్ పెట్టారు. యాక్షన్ సీక్వెన్సులోని హీరో రక్షిత్ అట్లూరి స్టిల్ తో డిజైన్ చేసిన ఈ పోస్టర్ ఇంట్రెస్ట్ క్రియేట్ చేస్తోంది. "ఆపరేషన్ రావణ్" సినిమాలో రాధికా శరత్ కుమార్, చరణ్ రాజ్, తమిళ నటుడు విద్యా సాగర్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమా విజయంపై మూవీ టీమ్ కాన్ఫిడెంట్ గా ఉన్నారు.

## "చౌకీదార్" గ్రాండ్ గా ప్రారంభం



యాక్టర్ పృథ్వీ అంబర్ అప్ కమింగ్ పాన్ ఇండియా మూవీ 'చౌకీదార్' షూటింగ్ ప్రారంభమైంది. బెంగళూరులోని బండే మహంకాళి ఆలయంలో ముహూర్తపు వేడుక ఘనంగా జరిగింది. నిర్మాత కల్లహళ్లి చంద్రశేఖర్ క్లాప్ కొట్టి వేడుకను ప్రారంభించగా, సాయికుమార్ కెమెరా స్విచాన్ చేశారు. చంద్రశేఖర్ బండియప్ప దర్శకత్వం వహిస్తున్న 'చౌకీదార్' చిత్రంలో 'డైలాగ్ కింగ్'గా పేరుగాంచిన సాయికుమార్ ప్రధాన పాత్రలో నటించగా, ధన్యారామ్ కుమార్ ఫిమేల్ లీడ్ రోల్ లో నటిస్తున్నారు. ముహూర్తాన్ని పురస్కరించుకుని చిత్రబృందం చిత్ర విశేషాలను తెలియజేసేందుకు మీడియా సమావేశం ఏర్పాటు చేసింది. దర్శకుడు చంద్రశేఖర్ బండియప్ప మాట్లాడుతూ..''మల్టీ లాంగ్వేజస్ లో విడుదలవుతున్న నా ఆరో చిత్రమిది. కల్లహళ్లి చంద్రశేఖర్ ఈ చిత్రానికి నిర్మాత. రథావర విజయం తర్వాత మరో చిత్రానికి దర్శకత్వం వహించాలని నన్ను సంప్రదించారు. పృథ్వీ లవర్ బాయ్‌గా నటించారు. ఈ సారి వేరే కథ చెప్పాలనుకున్నాను. ఆయన అంగీకరించారు. ఆయన ఆ పాత్ర కోసం ఇంటెన్స్ గా ప్రీపేర్ అవుతున్నారు. మేడమ్, సాయి కుమార్ సార్, ధర్మా సార్‌లకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను. సచిన్ బస్రూర్ సంగీతాన్ని సమకూర్చారు' అన్నారు

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.